Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 25 | సంచిక : 153 | హైదరాబాద్ | శనివారం 7 జూన్ 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

## మంత్రి మండలి ఆమోదంతోనే బ్యారేజీల నిర్మాణం

### నాటి సీఎం కేసీఆర్ నిర్ణయంతోనే క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

- నాతోపాటు, హరీశ్, తుమ్మలతో కూడిన సబ్‌కమిటీ నిర్ణయం మేరకే రీడిజైనింగ్
- కాళేశ్వరం కమిషన్ ఎదుట ఈటల రాజేందర్ వాంగ్మూలం
- తుమ్మిడిహెట్టి వద్ద నీళ్ల లేకనే మేడిగడ్డకు ప్రాజెక్టు మార్చినట్లు వెల్లడి
- నిర్మాణాల్లో ఆర్థికపరమైన క్రమశిక్షణ లోపించిందా అన్న జస్టిస్ ఘోష్
- ఆర్థికశాఖకు సంబంధం లేదని పేర్కొన్న ఈటల

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలు నాటి భారాస మంత్రి మండలి నిర్ణయంతోనే జరిగాయని ఆ ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా పనిచేసి, ప్రస్తుతం భాజపా ఎంపీగా ఉన్న ఈటల రాజేందర్ పేర్కొన్నారు. బ్యారేజీలపై న్యాయ విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట ఈటల శుక్రవారం హాజరయ్యారు. బహిరంగ విచారణలో భాగంగా కమిషన్ ఆయనను క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో ఉన్న కమిషన్ కార్యాలయంలో మధ్యాహ్నం అరగంట పాటు విచారించింది. ఈటలను మొత్తం 19 ప్రశ్నలను అడిగి.. వాటికి ఆయన ఇచ్చిన

- మిగతా 2వ పేజీలో







## ఆరునూరైనా

# మూసీ ప్రక్షాళన

"పదేళ్లు దోచుకుతిన్న రాబందులు మమ్మల్ని ప్రశ్నిస్తాయట.. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి సంబంధించి కమిషన్ నోటీసులు ఇస్తే, విచారణకు హాజరై జవాబు చెప్పాల్సింది పోయి మాపై విమర్శలు చేస్తున్నారు. గంధమల్ల రిజర్వాయర్‌కు నీళ్లెలా ఇస్తారని ఓ పెద్దమనిషి ప్రశ్నిస్తున్నారు. ఎస్సారెస్పీ, మిడ్ మానేరు వంటి ఎన్నో ప్రాజెక్టులు కట్టిన మాకు గంధమల్లకు నీళ్లు ఎలా ఇవ్వాలో తెలియదా? ఆరునూరైనా ఆ రిజర్వాయర్‌ను పూర్తి చేస్తాం" అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. భారాస నాయకులను లక్ష్యంగా చేసుకుని నిప్పులు చెరిగారు. ఆరునూరైనా మూసీ ప్రక్షాళన చేసితీరతామన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామంలో సుమారు రూ.1,051 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే తొమ్మిది అభివృద్ధి పనులకు సంబంధించి ఒకేచోట ఏర్పాటు చేసిన శంకుస్థాపన శిలాఫలాకాలను సీఎం ఆవిష్కరించారు.

- ఇతర ప్రాజెక్టులూ పూర్తి చేస్తాం..
- నాకేం కోరికలు లేవు.. రాష్ట్రాభివృద్ధి తప్ప!
- కేసీఆర్.. ముందు మీ బిడ్డ ప్రశ్నలకు సమాధానం చెప్పండి
- నోటీసు ఇస్తే విచారణకు రాకుండా మాపై విమర్శలా?.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్న
- గంధమల్ల రిజర్వాయర్ సహా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాతీర్పు ప్రతినిధి, నల్గొండ

వీటిలో గంధమల్ల జలాశయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, ప్రభుత్వ వైద్య కళాశాల భవనం, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 12 వార్డుల అభివృద్ధి పనులు తదితరాలున్నాయి. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమాల సందర్భంగా నిర్వహించిన బహిరంగసభలో సీఎం మాట్లాడారు. "గత సర్కారు పదేళ్ల హయాంలో ఉద్యోగులకు సకాలంలో జీతాలు వేయలేదు. రాష్ట్రంలోని 5 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు మేం ఒకటో తేదీనే వేతనాలు జమ చేస్తున్నాం. ఉద్యోగులకు రెండు డీఏలు ప్రకటిస్తే మెచ్చుకోవాల్సింది పోయి విమర్శిస్తున్నారు. ఆనాడు కేసీఆర్ వాసాలమర్రికి వచ్చి ఆకుల ఆగవ్వకు అల్లనేరేడు పండు ఇచ్చి ఆసుపత్రిపాలు చేశారు. వాసాలమర్రిలో ఇళ్లు కూలగొట్టి శ్మశానంలా మార్చారు. ఆయన ఆగం చేసినా.. వాసాలమర్రి పరిస్థితిని బాగు చేయాలని మా నాయకులను ఆదేశిస్తున్నా. ఇవాళ కేసీఆర్‌కు ఒక నోటీసు ఇస్తేనే ఆగమాగం అవుతున్నారు. నెలల కొద్దీ జైలు జీవితం గడిపిన మేమేం

- మిగతా 2వ పేజీలో

## బనకచర్ల చట్టబద్ధత పరిశీలనకు కేంద్రం భరోసా


### జలశక్తి మంత్రి రాసిన లేఖను విడుదల చేసిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

- కేంద్ర ప్రభుత్వం ఏపీకి చట్టవిరుద్ధంగా సహకరిస్తుందనుకోవడం లేదని వ్యాఖ్య
- పదేళ్లపాటు ద్రోహం చేసి... భారాస నాటకాలాడుతోందని మండిపాటు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు ప్రతిపాదనలు కేంద్రానికి అందితే... దాని చట్టబద్ధత తదితర అంశాలపై నిబంధనల మేరకు పరిశీలిస్తామంటూ కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ భరోసా ఇచ్చారు. ఈ మేరకు పాటిల్ తెలంగాణకు లేఖ రాయగా... రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం విడుదల చేశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా ఉత్తమ్ మాట్లాడుతూ... "తెలంగాణ ప్రయోజనాలకు తీవ్రస్థాయిలో విఘాతం కలిగించనున్న బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణంలో ఏపీ ఉల్లంఘనలను పూర్తిస్థాయిలో వివరిస్తూ జనవరి 22న జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు

- మిగతా 2వ పేజీలో





## 'టాస్క్' ద్వారా 4,100 మందికి ఉద్యోగాలు

### ఈ ఏడాది 6 వేల మందికి శిక్షణ

### మంత్రి శ్రీధర్‌బాబు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

గత ఏడాదికాలంలో 4,100 మంది ఉద్యోగాలు పొందడంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి(టాస్క్) క్రియాశీలకంగా వ్యవహరించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు తగినవిధంగా నైపుణ్యాలపై శిక్షణ అందించి యువత ఉద్యోగాలు పొందడంలో టాస్క్ సాయం చేస్తోందని చెప్పారు. ఈ విద్యాసంవత్సరంలో కనీసం 6 వేల మంది నిరుద్యోగులకు ఆధునాతన సాంకేతిక శిక్షణ అందించి ప్లేస్‌మెంట్స్ కల్పించేలా భారీ లక్ష్యం నిర్దేశించుకోవాలని టాస్క్ అధికారులను మంత్రి ఆదేశించారు. 'టాస్క్' కార్యక్రమాలపై శుక్రవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "గత ఏడాదిలో టాస్క్ రికార్డుస్థాయిలో 1,37,677 మంది విద్యార్థులు, 2,791 మంది ఫ్యాకల్టీ సభ్యులకు వివిధ సాంకేతిక, నైపుణ్య అంశాల్లో శిక్షణ అందించింది. 21

- మిగతా 2వ పేజీలో

## బనకచర్లపై సుప్రీంకోర్టుకు వెళ్లే బాధ్యత లేదా?

### ప్రధానిని సీఎం ప్రశ్నించకుండా ఎందుకు మౌనంగా ఉన్నారు?

### మాజీ మంత్రి హరీశ్‌రావు



ప్రజాతీర్పు ప్రతినిధి, దుబ్బాక

"క్యాబినెట్ సమావేశంలో బనకచర్ల ప్రాజెక్టుపై సమయం లేక చర్చించలేదనడం విడ్డూరంగా ఉంది. ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లే బాధ్యత లేదా? నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధానమంత్రిని సీఎం ప్రశ్నించకుండా ఎందుకు మౌనంగా ఉన్నారు? ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే భారాస సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్లను ఆపి.. తెలంగాణ ప్రయోజనాలను కాపాడుతుంది" అని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక

- మిగతా 2వ పేజీలో





## జమ్మూకశ్మీర్ అభివృద్ధికి ఆటంకం రానీయను

### ప్రధాని నరేంద్ర మోదీ హామీ

**కట్రా:** జమ్మూకశ్మీర్ భారతావనికి మకుటం లాంటిదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివర్ణించారు. ఇక్కడి ప్రజలకు తన పూర్తి మద్దతు అందిస్తామని అభయమిచ్చారు. పహల్గాం ఉగ్రదాడి జమ్మూకశ్మీర్‌లో అభివృద్ధి పనులకు ఆటంకంగా మారనీయబోనని ఆయన శుక్రవారం ప్రతినపూనారు. "ఆపరేషన్ సిందూర్" కొనసాగిన రోజుల్లో పాకిస్థాన్ ప్రయోగించిన శతఘ్ని గుండ్లకు ధైర్యంగా ఎదురొడ్డిన సరిహద్దు ప్రాంత వాసులను ప్రశంసించారు. పాకిస్థాన్ దాడిలో పూర్తిగా ధ్వంసమైన ఒక్కో ఇంటికి రూ.2 లక్షలు, పాక్షికంగా దెబ్బతిన్న ఒక్కో ఇంటికి రూ.లక్ష అదనపు సాయం ప్రకటించారు. "జమ్మూకశ్మీర్ యువత కలల సాకారానికి పూర్తి మద్దతునిస్తాం. దీనికి ఏ అవరోధం వచ్చినా ముందుగా నేనే అడ్డుగా నిలుస్తాను" అని ప్రధాని

- మిగతా 2వ పేజీలో

# ఆరునూరైనా మూసీ ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి)




అనుకోవాలి. ఆనాడు ప్రధానమంత్రిగా పనిచేసిన పీవీ నరసింహారావు ఒక కేసులో సెషన్స్ జడ్జి ముందు హాజరయ్యారు. మరి కేసీఆర్‌కు ఎందుకు మినహాయింపు? తన తండ్రి చుట్టూ దెయ్యాలున్నాయని ఆ ఇంటి ఆడబిడ్డ బహిరంగంగా ప్రకటించినా.. ఆ నాయకుడు సమాధానమివ్వకుండా ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. ముందు మీ బిడ్డ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి. ఇకపై ఆ పార్టీని బీఆర్ఎస్ అని పిలవద్దు. దెయ్యాల రాజ్య సమితి (డీఆర్ఎస్) అని పిలవాలి. ఆ పార్టీలో ఉన్న కొరివి దెయ్యాలను తెలంగాణ పొలిమేర వరకు తరిమికొట్టాలి.

**టీటీడీ తరహాలో వైటీడీ అభివృద్ధి**

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం. టీటీడీలా యాదగిరిగుట్టకు వైటీడీ పేరిట ప్రత్యేక బోర్డు, కమిటీని ఏర్పాటు చేశాం. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. ఆనాటి ప్రభుత్వం యాదగిరిగుట్టను యాదాద్రి అని మార్చడం, గుట్టపైన సామాన్యుల దుకాణాలు తొలగించడం, భక్తులకు వసతులు లేకుండా చేయడంతో.. ఆ స్వామి ఆగ్రహించి ఆ పార్టీ ఓడిపోయేలా చేశారు. మేం అధికారంలోకి రాగానే యథాతథంగా యాదగిరిగుట్ట పేరును ఉంచాం. గుట్టపై భక్తులు నిద్ర చేసేందుకు త్వరలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. తిరుపతి తరహాలోనే గుట్టలో వైద్య కళాశాల, అన్ని కోర్సులతో ప్రపంచ స్థాయి యూనివర్సిటీని ఏర్పాటు చేస్తాం. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం.

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం**

గత ఏడాది నవంబరు 8న నా పుట్టినరోజు సందర్భంగా లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని.. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని మాట ఇచ్చా. ఆరునూరైనా దీంతోపాటు మిగిలిన ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం. మూసీ పక్కన చిన్న ఇళ్లు వేసుకుని ఉన్న ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ ప్రజలను విపక్ష నాయకులు రెచ్చగొట్టి ప్రక్షాళనకు అడ్డుపడుతున్నారు. వారిని తొక్కుకుంటూ ముందుకు వెళతాం. ఆనాటి ప్రభుత్వంలో రూ.20 లక్షల కోట్లు బడ్జెట్‌లో కేటాయించామని గొప్పలు చెప్పిన నాయకులు.. రూ. 2 వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గం పనులను ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందించాం. ఇందిరా మహిళా శక్తి పథకం కింద రుణాలు అందించి పదేళ్లలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రుణాల చెక్కులను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జైవీర్ రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం, మందుల సామేలు, ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న, శ్రీపాల్‌రెడ్డి, నెల్లికంటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

**చెప్పిందే చేస్తాం: మంత్రి కోమటిరెడ్డి**

కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది తప్పక చేస్తుంది.. ఎక్కడికి వెళ్తే అక్కడ బూటకపు మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడం భారాస నైజం. నాడు యాదాద్రిని అభివృద్ధి చేస్తున్నామని చెప్పి అక్కడ భూములు కోల్పోయిన వారిని విస్మరించారు. ఆటో కార్మికులకు అన్యాయం చేశారు. మేం చెప్పిన విధంగా అధికారంలోకి రాగానే గుట్టపైకి ఆటోలను అనుమతించాం. భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఈ ప్రాంత ప్రజలకు మిషన్ భగీరథ జలాలు అందించాలని మంత్రి సీతక్కతో కలిసి రూ.210 కోట్ల పనులను ప్రారంభించాం. 3 నెలల్లో తాగునీరందిస్తాం.

# బనకచర్లపై సుప్రీంకోర్టుకు వెళ్లే బాధ్యత లేదా?

(మొదటి పేజీ తరువాయి)



భారాస పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. "తెలంగాణ నీళ్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలించుకుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం, భాజపా నాయకులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుకు పూర్తిగా దాసోహమైంది. విజయవాడలో సీఎం చంద్రబాబును ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు కలిశారనేది వాస్తవం. రాష్ట్రంలో 65 టీఎంసీల కృష్ణా జలాలను తక్కువగా వాడిన చేతకాని ప్రభుత్వం ఇది. ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంటలను ప్రభుత్వం ఎండబెట్టి, క్రాప్ హాలిడే ఇచ్చినట్లయింది. అనుమతులు లేకుండా శ్రీశైలం కుడి బ్రాంచి కాలువ లైనింగ్ పనులు జరుగుతున్నా నిలువరించడం లేదు. ఈ పనులు పూర్తయితే రోజూ 90 వేల క్యూసెక్కుల నీరు ఆంధ్రాకు వెళతాయి.

**అబద్ధాలలో సీఎంను మించిపోయిన ఉత్తమ్**

కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని అబద్ధపు ప్రచారం చేసిన సీఎం.. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో గంధమల్ల జలాశయానికి శంకుస్థాపన చేశారు. దానికి నీళ్లు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పాలి. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్‌రెడ్డి. నేడు ఆ విషయంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.. రేవంత్‌రెడ్డినే మించిపోయారు. గురువారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయాలు ప్రజలను, ఉద్యోగులను పూర్తిగా నిరాశ పరిచాయి. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్న ఏకైక రాష్ట్రం.. దేశంలోనే ఒక్క తెలంగాణ మాత్రమే" అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు.

# టాస్క్' ద్వారా 4,100 మందికి ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాల్లోని 148 కళాశాలలు, పలు కంపెనీల ప్రాంగణాల్లో నిర్వహించిన జాబ్‌మేళాల్లో 4,100 మంది ఉద్యోగాలు పొందారు. వీరికి కనీస వార్షిక ప్యాకేజీ రూ.2.4 లక్షలు ఉండడం విశేషం. 'వెరిస్క్ ఎనలైటిక్స్' అనే అమెరికన్ కంపెనీ హైదరాబాద్ క్యాంపస్ కోసం ఏడాదికి రూ.11 లక్షల ప్యాకేజీతో సాంకేతిక నిపుణులను ఎంపిక చేసుకుంది. హ్యుండాయ్ మోబిస్ సంస్థ టాస్క్ ద్వారా 42 మందికి శిక్షణ అందించి ఉద్యోగాల్లో నియమించుకుంది. నియన్ బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్ రూ.6 లక్షల వార్షిక ప్యాకేజితో 63 మందిని నియమించుకుంది. '1ఎం1బీ' ఫౌండేషన్ తెలంగాణలో ఏర్పాటుచేసిన గ్రీన్‌స్కిల్స్ అకాడమీ ద్వారా మేడ్చల్, సంగారెడ్డి, నిజామాబాద్, కామారెడ్డి, మంచిర్యాల జిల్లాల నుంచి 7,000 మంది విద్యార్థులు శిక్షణ పొందారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన నలుగురు ఐక్యరాజ్య సమితి 2024 డిసెంబరులో న్యూయార్క్‌లో నిర్వహించిన గ్లోబల్ సదస్సుకు హాజరయ్యారు. దివ్యాంగులైన యువతకు వివిధ నైపుణ్యాల్లో శిక్షణనిచ్చి ఉద్యోగాలు పొందేలా సాయపడేందుకు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు టాటాట్రస్ట్‌తో టాస్క్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. యానిమేషన్, గేమింగ్, వీఎఫ్ఎక్స్, కామిక్స్‌లో యువతకు మూడేళ్లపాటు శిక్షణ ఇచ్చేందుకు ట్వాగా అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. వచ్చే మూడేళ్లలో ఎక్స్ఆర్ మోంక్ అనే కంపెనీ ద్వారా 10 వేల మంది విద్యార్థులకు వర్చువల్ రియాలిటీ వంటివాటిపై శిక్షణ కోసం ఎంఓయూ చేసుకుంది. తొలి విడతగా 500 మంది ప్రభుత్వ ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ ఏఐ టూల్స్ వినియోగంలో వర్క్‌షాప్ నిర్వహించింది" అని వివరించారు.



# మంత్రి మండలి ఆమోదంతోనే బ్యారేజీల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

వాంగ్మూలాన్ని నమోదు చేసింది. గత ప్రభుత్వంలో ఏ సమయంలో ఆర్థికమంత్రిగా పని చేశారు.. మూడు బ్యారేజీలపై నిర్ణయం ఎవరు తీసుకున్నారు.. అంటూ జస్టిస్ ఘోష్ ఈటల రాజేందర్‌కు పలు ప్రశ్నలు వేశారు. వాటికి ఈటల సమాధానాలు ఇస్తూ.. "2014 జూన్ 2 నుంచి 2018 డిసెంబరు 18 వరకు అప్పటి ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా పనిచేశా. మేడిగడ్డ బ్యారేజీ కంటే ముందు రూ.38 వేల కోట్లతో తుమ్మిడిహెట్టి వద్ద నుంచి నీటిని ఎత్తిపోసేందుకు ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టగా.. అనుమతుల విషయంలో కేంద్ర జలసంఘం, మహారాష్ట్ర ప్రభుత్వం పలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. మహారాష్ట్రలో ముంపు ఉండటం, రక్షిత అటవీ ప్రాంతం మునుగుతుండటంతో తుమ్మిడిహెట్టి బ్యారేజీని 152 మీటర్ల నుంచి 148 మీటర్లకు తగ్గించాలని మహారాష్ట్ర సూచించింది. ఈ ప్రాజెక్టు ద్వారా 30 టీఎంసీలు పట్టణ ప్రాంతాలకు, 15 టీఎంసీలు పరిశ్రమలకు, 10 టీఎంసీలు గ్రామీణ ప్రాంతాల తాగునీటికి, 16.15 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది లక్ష్యం. కానీ అందుకు తగినట్లు తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదు. దీంతో బ్యారేజీని మేడిగడ్డకు మార్చాం. దీనికి సంబంధించి టెక్నికల్ కమిటీ క్షేత్రస్థాయి అధ్యయనం చేసింది. ఈ క్రమంలో పునరాకృతిపై నాటి సీఎం కేసీఆర్ క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుకు నిర్ణయించారు. నాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఛైర్మన్‌గా ఉన్న కమిటీలో నాతోపాటు రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సభ్యులుగా నియమించారు. టెక్నికల్ కమిటీ ఇచ్చిన నివేదికపై క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించి సభ్యుల సంతకాలతో ప్రాజెక్టు పునరాకృతి (రీడిజైన్)కి, మూడు బ్యారేజీల నిర్మాణానికి నిర్ణయించాం. ఆ తరువాత సబ్ కమిటీ నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ముందు పెట్టగా మంత్రి మండలి మొత్తం ఆమోదం తెలిపింది. మొదట కాళేశ్వరం ప్రాజెక్టును రూ.63 వేల కోట్లతో ప్రతిపాదించగా.. రైతుల నుంచి డిమాండ్లు రావడం, నిర్మాణం జరిగే కొద్దీ వచ్చిన మార్పులతో రూ.85 వేల కోట్ల వరకు పెరిగింది. ఈ రోజుకు ఎంత అయిందో నాకు తెలియదు" అని పేర్కొన్నారు.

**కార్పొరేషన్ ద్వారానే నిధుల విడుదల**



బ్యారేజీలను ఎవరు నిర్ణయించారు? సబ్ కమిటీ నిర్ణయం మేరకే పునరాకృతితో ప్రాజెక్టు చేపట్టారా? మూడు బ్యారేజీల నిర్మాణాలను ప్రతిపాదించింది నిపుణుల కమిటీ కాదా? కాళేశ్వరం కార్పొరేషన్ లక్ష్యం ఏంటి.. అనే ప్రశ్నలకు ఈటల సమాధానమిస్తూ... "గోదావరిపై ఎక్కడెక్కడ బ్యారేజీలు నిర్మించాలనే దానిపై నిపుణుల కమిటీ అధ్యయనం చేశాక మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద నిర్మించాలనే నిర్ణయం జరిగింది. ప్రతి నిర్మాణం కూడా మంత్రి మండలి ఆమోదంతోనే జరిగింది. కొత్త రాష్ట్రం కావడంతో ప్రాజెక్టు నిర్మాణానికి నిధుల వెసులుబాటు కోసం ప్రత్యేకంగా (ఎస్పీవీ) కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ (కేఐపీసీఎల్)ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నీటిపారుదల నిపుణుడు హరిరాంను దానికి ఛైర్మన్‌గా నియమించింది. కార్పొరేషన్ తీసుకున్న రుణాలకు గ్యారంటీగా ప్రభుత్వం సంతకాలు చేసింది. నిధుల విడుదల అంతా కార్పొరేషన్ ద్వారానే జరిగింది. ఆర్థికశాఖకు సంబంధం లేదు" అని పేర్కొన్నారు. ప్రభుత్వ బడ్జెట్ నుంచి కాకుండా బ్యారేజీల నుంచి నీటి వినియోగంతో వచ్చే రెవెన్యూ ద్వారా రుణాల చెల్లింపులు చేస్తామంటూ విజయా బ్యాంకుతో చేసుకున్న రుణ ఒప్పందంలో కేఐపీసీఎల్ ప్రత్యేకంగా పేర్కొంది కదా.. అని కమిషన్ ప్రశ్నించగా.. "వివిధ కేటగిరీల కింద నీటి సరఫరా ద్వారా వచ్చే రాబడి నుంచి చెల్లింపులు చేయాలని కార్పొరేషన్ నిర్ణయించింది" అని ఈటల బదులిచ్చారు. 2015 ఆగస్టు 13న రూ.5.95 కోట్లతో డీపీఆర్ రూపకల్పనకు ప్రభుత్వం వ్యాప్కోస్‌కు చెల్లింపులకు ఉత్తర్వులు ఇచ్చింది కదా అన్న ప్రశ్నకు మంత్రి మండలి ఆమోదంతోనే అది జరిగిందని అన్నారు.

**మా రాజకీయ నాయకులకు సంబంధం లేదు**

బ్యారేజీలు నిర్మించిన స్థలం సరైనది కాదనే విషయంపై మీరేమంటారు.. అన్న ప్రశ్నకు ఈటల స్పందిస్తూ.. "ఏ బ్యారేజీ ఎక్కడ కట్టాలనేది టెక్నికల్ కమిటీ చూసుకుంటుంది. ఆర్థికశాఖకు సంబంధం లేదు. నేను సమాధానం చెప్పలేను. మా రాజకీయ నాయకులకు సంబంధం లేదు. సాంకేతిక నిర్ణయాలు మేం తీసుకోలేం" అని స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఆర్థిక క్రమశిక్షణ కొరవడిందా అన్న ప్రశ్నకు.. "ఆర్థిక క్రమశిక్షణ నీటిపారుదలశాఖ బాధ్యత. వారికి ప్రత్యేకంగా ఎకౌంట్స్ విభాగం ఉంటుంది. దస్త్రాలన్నీ వారి వద్దే ఉంటాయి. ఆర్థికశాఖకు సంబంధం లేదు" అని పేర్కొన్నారు.

**కాళేశ్వరం కమిషన్ నివేదిక త్వరగా బయట పెట్టాలి: ఈటల రాజేందర్**

కాళేశ్వరంలో జరిగిన అవకతవకలకు, తనకు ఎలాంటి సంబంధం లేదని జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు చెప్పానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరగా బయట పెట్టి దోషులెవరో తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణకు హాజరైన అనంతరం.. బీఆర్‌కే భవన్ ప్రాంగణంలో ఈటల మీడియాతో మాట్లాడారు. తాను ఏ పార్టీలో ఉన్నా విలువలతో కూడిన రాజకీయ నాయకునిగా కొనసాగానని అన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు తడబడకుండా సమాధానం చెప్పానని పేర్కొన్నారు. కాళేశ్వరం సృష్టికర్త కేసీఆరేనని కమిషన్‌కు చెప్పారా అని విలేకరులు ప్రశ్నించగా.. అలా అని తాను చెప్పలేదని, ఆ విషయాన్ని అనేకమార్లు కేసీఆరే అన్నారని ఈటల బదులిచ్చారు. తనను కాళేశ్వరం కమిషన్ విచారణకు పిలవగానే కొందరు కారుకూతలు కూస్తున్నారని.. అవి వింటుంటే బాధగా ఉందని కాంగ్రెస్‌పై ఈటల మండిపడ్డారు.



# జమ్మూకశ్మీర్ అభివృద్ధికి ఆటంకం రానీయను

(మొదటి పేజీ తరువాయి)

ఉద్ఘాటించారు. పహల్గాంలో పర్యాటకులపై దాడికి పాల్పడటం ద్వారా కశ్మీరీ ప్రజల బతుకుతెరువును ధ్వంసం చేయాలని పాకిస్థాన్ కుట్ర పన్నిందని ఆయన అన్నారు. కశ్మీర్‌లోయలో తొలి రైల్వే సేవను ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. "దశాబ్దాలుగా కొనసాగుతున్న తీవ్రవాదం కశ్మీర్‌లో పాఠశాలల్ని బుగ్గి చేసింది. రెండు తరాల భవితవ్యాన్ని నాశనం చేసింది. ఆస్పత్రులనూ వారు (ఉగ్రవాదులు) తగులబెట్టారు. స్థానికులు ఎన్నికల్లో పోటీకి నిలవడమే పెను సవాలుగా మారింది" అని అన్నారు. గతనెల 6 నుంచి 10వ తేదీ వరకూ దేశ సరిహద్దులోని పుంఛ్, జమ్మూ తదితర ప్రాంతాల్లో పాకిస్థాన్ శతఘ్ని గుండ్లు జరిపిన విధ్వంసాన్ని ప్రస్తావిస్తూ, పౌర ఆవాసాలపై దాడికి పూనుకోవడం ద్వారా పొరుగుదేశం తన నిస్సహాయతను ప్రదర్శించిందని అన్నారు.

**తొలి రైలుకు జెండా ఊపిన మోదీ**

జమ్మూకశ్మీర్‌లోని కట్రా, శ్రీనగర్ పట్టణాల మధ్య వందేభారత్ రైలు సేవలను ప్రధాని శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. దీంతోపాటు రూ.1,486 కోట్ల వ్యయంతో నిర్మించిన చినాబ్ రైల్వే వంతెనను కూడా ప్రారంభించారు. చినాబ్ నదిపై నిర్మించిన రైల్వే వంతెన ప్రపంచంలోనే అతి ఎత్తైనది కాగా.. ప్రధాని జెండా ఊపి ప్రారంభించిన కట్రా-శ్రీనగర్ వందేభారత్ జమ్మూ ప్రాంతాన్ని కశ్మీర్‌తో కలిపే తొలి రైలు. చినాబ్ నదిపై నిర్మించిన రైల్వే వంతెనపై ప్రధానమంత్రి భారత జాతీయ జెండా పట్టుకొని నడిచారు. అనంతరం అంజి నదిపై నిర్మించిన కేబుల్ వంతెనను ప్రధాని ప్రారంభించారు. ఇది భారత్‌లో నిర్మించిన తొలి కేబుల్ బ్రిడ్జి. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చినాబ్ నదిపై ఉపరితలానికి 359 మీటర్ల(1,178 అడుగుల) ఎత్తులో కట్టిన వంతెన ఒక వాస్తుశాస్త్ర అద్భుతం. ప్రపంచంలోనే అతి ఎత్తైన ఈ బ్రిడ్జి పారిస్ నగరంలోని ఈఫిల్ టవర్ కన్నా, న్యూయార్క్‌లోని స్టాట్యూ ఆఫ్ లిబర్టీ కన్నా ఎక్కువ ఎత్తు కలిగి ఉంది. ఉధంపుర్-శ్రీనగర్-బారాముల్లా రైల్ లింకు ప్రాజెక్టులో భాగంగా 1315 మీటర్ల పొడవున నిర్మించిన ఈ బ్రిడ్జి భూకంపాలనేకాక ఉధృతమైన గాలుల్ని, ఇతర ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని నిలిచేలా సామర్థ్యం కలిగివుంది. కట్రా-బనిహాల్ మధ్య 111 కిలోమీటర్ల పొడవున్న రైల్వే మార్గానికి ఈ బ్రిడ్జి కీలక లంకె. దీని నిర్మాణానికి 2002లోనే అనుమతి లభించింది. అయితే పనులు మాత్రం 2017లో ప్రారంభమయ్యాయి. ఈ వంతెన నిర్మాణం కోసమే 26 కిలోమీటర్ల అప్రోచ్ రోడ్డు, 400 మీటర్ల సొరంగ మార్గం నిర్మించినట్టు రైల్వే అధికారులు తెలిపారు. వంతెన నిర్మాణంలో భాగంగా అతిపొడవైన ఉక్కు ఆర్చి(ధనువాకారంలో వంచిన లోహనిర్మాణం) అంత ఎత్తులో జతచేయడం ఒక అద్భుతం, అసాధారణం. ఈ ఆర్చి నిర్మాణాన్ని 2021 ఏప్రిల్‌లో పూర్తి చేశారు. కశ్మీర్‌లోయను దేశంలోని ఇతర ప్రాంతాలతో కలిపే ఈ వంతెన ఆ ప్రాంత పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని భావిస్తున్నారు.

చినాబ్ వంతెనతో పాటు ప్రధాని ప్రారంభించిన అంజి వంతెన కూడా ఒక వాస్తుకళాఖండమే. ఇది దేశంలో రెండో అతి ఎత్తైన బ్రిడ్జి. దీనిని నిర్మించాలని 2016 అక్టోబరులో నిర్ణయించారు. ఈ బ్రిడ్జిని అంజీ నదికి చెందిన లోతైన ఇరుకైన లోయపై నిర్మించారు. 725 మీటర్ల పొడవున్న ఈ బ్రిడ్జి కట్రా రియాసి పట్టణాలను అనుసంధానిస్తుంది. 331 మీటర్ల ఎత్తున్న ఈ వంతెనకు ఒక వయాడక్టు, ఒక అప్రోచ్ బ్రిడ్జి కూడా నిర్మించారు. ఉధృతమైన గాలులనే కాకుండా తీవ్రమైన పేలుళ్లనూ తట్టుకునేలా దీన్ని నిర్మించారు.

# బనకచర్ల చట్టబద్ధత పరిశీలనకు కేంద్రం భరోసా

(మొదటి పేజీ తరువాయి)

లేఖ రాశాం. దానికి స్పందనగా ఆయన ఇటీవల ప్రత్యుత్తరం పంపారు" అని తెలిపారు. "గోదావరి-బనకచర్ల అనుసంధానంపై ఏపీ నుంచి ఇప్పటివరకు ప్రతిపాదనలేవీ రాలేదు. సంబంధిత వివరాలు(డీపీఆర్) వస్తే సీడబ్ల్యూసీ, జలశక్తి మంత్రిత్వ శాఖల ద్వారా... ఆ ప్రాజెక్టు చట్టబద్ధత, ట్రైబ్యునల్ అవార్డు, అంతర్రాష్ట్ర ఒప్పందాలు, 2014 ఏపీ విభజన చట్టం తదితర అంశాలపై పరిశీలింపజేస్తాం" అని పాటిల్ హామీ ఇచ్చారని ఉత్తమ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు విషయాన్ని కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ దృష్టికి సైతం తీసుకెళ్లామని, కేంద్రం ఏపీకి చట్ట విరుద్ధంగా సహరిస్తుందని అనుకోవడం లేదన్నారు. రాష్ట్రానికి న్యాయం చేయడానికి కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు కేంద్రాన్ని ఒప్పించాలన్నారు. "ఉమ్మడి ఏపీలో కన్నా తెలంగాణ వచ్చాకనే కృష్ణా జలాల్లో తెలంగాణకు ద్రోహం జరిగింది. ఉమ్మడిగా ఉన్నప్పుడు 2004 నుంచి 2014 వరకు కృష్ణా బేసిన్ వెలుపలకు ఆంధ్రప్రదేశ్ 724 టీఎంసీలను మళ్లించుకుంది. 2014 నుంచి 2023 డిసెంబరు వరకు భారాస హయాంలో 1,254 టీఎంసీలను మళ్లించింది. కాళేశ్వరం నిర్మాణంలో వృథాను అరికట్టి ఉంటే కృష్ణా ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేవి. తుమ్మిడిహెట్టి వద్ద కాకుండా మేడిగడ్డలో ప్రాజెక్టు నిర్మించడంతో రూ.68 వేల కోట్లు అదనంగా ఖర్చయ్యాయి. ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతలను రూ.32 వేల కోట్లతో పూర్తిచేసుంటే మిగిలిన డబ్బుతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు, డిండి కూడా పూర్తయ్యేవి. తద్వారా 25.64 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వచ్చేది. తెలంగాణ ఏర్పాటయ్యాక కృష్ణా జలాల పంపిణీపై కేంద్ర వద్ద జరిగిన సమావేశంలో తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 512 టీఎంసీల పంపిణీకి సంబంధించిన ఒప్పందంపై కేసీఆర్ సంతకం చేశారు. ఇదే ఒప్పందాన్ని 2023 వరకు కొనసాగించి మరింత ద్రోహానికి పాల్పడ్డారు" అని ఉత్తమ్ ధ్వజమెత్తారు. "నాటి ఏపీ సీఎం జగన్‌తో కేసీఆర్ అలాయ్ బలాయ్ చేసుకున్నారు. ప్రగతిభవన్‌లో గోదావరి, కృష్ణా జలాల వినియోగంపై రెండుసార్లు చర్చించారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల కింద ఉమ్మడి రాష్ట్రంలో 3,850 క్యూసెక్కుల తరలింపు ఉంటే 2014 తరువాత దాన్ని 6,300 క్యూసెక్కులకు విస్తరించారు. కృష్ణా జలాల పరంగా రాయలసీమ ఎత్తిపోతలు... తెలంగాణకు మరణ శాసనమే. దీన్ని శ్రీశైలం బ్యాక్‌వాటర్‌లో 797 అడుగుల దిగువ నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా చేపట్టారు. ఈ ప్రాజెక్టుపై అపెక్స్ కౌన్సిల్లో అభ్యంతరం చెప్పాల్సి ఉండగా 2020లో ఆ సమావేశాన్ని వాయిదా కోరారు. పైగా ప్రాజెక్టు టెండర్లు పూర్తయ్యాక సమావేశానికి కేసీఆర్ హాజరుకావడం ద్వారా కుట్రపూరితంగా ఏపీకి పరోక్షంగా సహకరించారు. ఉమ్మడి రాష్ట్రంలో శ్రీశైలం నుంచి రోజుకు 47,850 క్యూసెక్కులు(4.1 టీఎంసీ) తరలించే సామర్థ్యంతో పథకాలు ఉండగా భారాస వచ్చాక 1,11,400 క్యూసెక్కులకు (9.6 టీఎంసీలు) వాటి విస్తరణ జరిగింది.



## 11 లక్షల రూపాయలతో కాప్రా ఈద్గా ఫ్లోరింగ్- ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్):-**

కాప్రా డివిజన్ పరిధిలోని ఈద్గా 11 లక్షల రూపాయల నిధులతో ఫ్లోరింగ్ పనులను పూర్తి కావడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరేపు బక్రీద్ పండుగ సందర్బంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది అని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది అని ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సంబంధిత అధికారులకు సూచించారు. బక్రీద్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి ఈద్గా కమిటీ అధ్యక్షుడు మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు బద్రుద్దిన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ , %ణతీ% ఎ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి కల...సాకారం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు: ఎల్ల బాల్ రెడ్డి

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ ముస్తాబాద్ జూన్ 6**

పేదింటి కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శుక్రవారం ముగ్గు లను అధికారులు,నాయకులు కలిసి పోశారు.అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు.ప్రజా ప్రభుత్వంలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన సాగుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ఆరు గ్యారంటిలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ముగ్గు పోసిన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన గూడూరు గ్రామంలో చెక్కపల్లి సంతోష, పుల్లూరి లత లు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో మాకు ఎలాంటి న్యాయం జరగలేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 18 నెలల్లోనే మాకు ఇందిరమ్మ ఇల్లు రావడం చాలా సంతోషంగా ఉందని లబ్ధిదారులు అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారి ఎంపీడీవో బీరయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భానుచందర్, గూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు చాకలి బాబు,సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, మామిండ్ల ఆంజనేయులు గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## బడిబాటలో ఉపాధ్యాయులు...

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్ :6: శుక్రవారం:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తీసుకొని (2025- 26) విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపట్టారు, శుక్రవారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని కొత్తపల్లి లో గ్రామసభ నిర్వహించి, ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జరీనా అంజుమ్ వివరించారు. రాష్ట్రప్రభుత్వం ఉచిత పార్టీ పుస్తకాలు, నోటుబుక్కులు, దుస్తులు, మధ్యాహ్న భోజనం, అందిస్తున్నదని కొత్తపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జరీనా అంజుమ్ తెలిపారు. ఈ సమావేశములో పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రమేష్, రాజేందర్, ఐలయ్య ,సంతోష్ కుమార్, స్వామి, అవినాష్, రేణుక, స్రవంతి, ప్రమీల, జ్యోతి, సుజాత, ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ తో పాటుతదితరులు పాల్గొన్నారు.



## ధర్మారం, కొత్తపల్లి, రామన్నపల్లి, లో భూభారతి రెవెన్యూ సదస్సులు

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్: 6: శుక్రవారం:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు శుక్రవారం రోజున జమ్మికుంట మండల పరిధిలోని ధర్మారం, కొత్తపల్లి, రామన్నపల్లి, గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారులు నిర్వహించారు ఈ సదస్సులో మొత్తం వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్న భూమికి సంబంధించి 167 దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకొని పరిష్కారం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయాప్ తాసిల్దార్ శ్రీనివాస్, గెద్దవార్లు, సత్యనారాయణ, శంకర్, ఎం,పీ.ఎస్.ఓ. సర్వేయర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది తోపాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# 8వ తేదీన కోడెల పంపిణీ

- అనారోగ్యం, గాయాలపాలైన జీవాలకు మెరుగైన చికిత్స అందించాలి
- కోడెల కొరకు ఎమ్మార్వో, ఆర్డీవో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు https://rajannasircilla.telangana.gov.in/
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- వేములవాడ తిప్పాపూర్ గోశాల ఆకస్మిక తనిఖీ

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, వేములవాడ, జూన్ -6**



ఈ నెల 8వ తేదీన ఆదివారం వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాల ఆవరణను పరిశీలించారు. అనారోగ్యానికి గురైన కోడెలకు అందిస్తున్న చికిత్స పై వైద్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. గోశాల ఆవరణలో పాడైన , నిరుపయోగంగా ఉన్న ఎండు గడ్డి మొత్తం తొలగించాలని అధికారులను ఆదేశించారు. గోశాలలోని పెద్ద కోడెల ద్వారా గాయాలపాలైన చిన్న కోడెల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రక్తస్రావాన్ని శుభ్రం చేస్తూ అయోడిన్ ఇతర మెడిసిన్లు అందజేయాలని ఆదేశించారు.

**క్రిటికల్ కండిషన్ లో ఐదు కోడెలు**

గోశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న 17 కోడెల లో ఐదు జీవాల పరిస్థితి క్రిటికల్ కండిషన్లో ఉన్నాయని పశు వైద్యాధికారులు తెలిపారు. వాటికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన రైతులు ఆన్లైన్లో జిల్లా వెబ్సైట్ గాని ఆఫ్లైన్లో స్థానిక ఎమ్మార్వో, ఆర్డీవో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రజలు,రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ https:// rajannasircilla. telangana. gov.in/ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.జియో ట్యాగింగ్, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో కోడెలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

## ఇల్లంతకుంటలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, ఇల్లంతకుంట జూన్ 6**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మాజీ ఎంపీపీలు వుట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టి అనంద రెడ్డి తో పాటు,మాజీసర్పంచ్ లు, మండలంలోని ఆయా గ్రామాల చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ,యువజన సంఘాల నాయకులు,వర్తక వ్యాపారులు,తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మండలంలో పేద ప్రజలను గుర్తించి ప్రభుత్వం అందించే పథకాలను ప్రతి ఒక్కరికి అందించి వారి గుండెలో నిలిచిపోవాలని వారు అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ప్రతి ఒక్కరిని ఆప్యాయతతో పలకరిస్తూ ప్రతి ఒక్కర్ని సన్నిహితంగా ప్రేమిస్తూ అందరి తో కలివిడిగా ఉంటూ ఈరోజు ప్రతి ఒక్కరు గుండెల్లో నిలిచిపోయాడని అన్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు, పలువురు,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరి అయిన గృహలక్ష్మి ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయించాలి

- 1వ వార్డు మాజీ కౌన్సిలర్ తిరుమల సదానందం



**నర్సంపేట జూన్ 6 ప్రజా తీర్పు**

బిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సంపేట అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకం కింద 1వ వార్డులోని నిరుపేద కుటుంబాలకు చెందిన 32 మందిని ఎంపిక చేసి గృహలక్ష్మి ఇల్లు మంజూరు చేయడం జరిగింది.. అందులో కొంతమంది బేస్మెంట్ లెవెల్...మరి కొంత మంది లెంటల్ లెవెల్ వరకు కొంతమంది స్లాబ్ వరకు పూర్తి చేసి ఉన్నారు.. వారు అప్పులు చేసి ఇల్లు నిర్మించుకోవడం జరిగింది.. బిఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే బిఆర్ఎస్ ప్రభుత్వంలో లబ్ధిదారులందరినీ పక్కనపెట్టి కొత్తగా కొంత మందికి మాత్రమే మంజూరి పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు బిఆర్ఎస్ ప్రభుత్వం మీకు 3 లక్షలు మాత్రమే ఇస్తుంది ఇండ్లు కట్టుకోవడానికి... కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 5 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించటంతో లబ్ధిదా రులు ఆశపడి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసినారు.. ఓటు వేసిన పాపనికి మోసపోయామని అప్పులపాలయ్యమని వారు మొరపెట్టు కుంటున్నారు.. కావున ప్రజల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కలెక్టర్నేతృత్వంలోఎంపికైన గృహలక్ష్మీ లబ్ధిదారులను గుర్తించి వారికి కూడా ఇండ్లు పత్రాలు ఇవ్వాలని వేడుకుంటున్నాము.. లేనియెడల గృహలక్ష్మి లబ్ధిదారులతో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో ధర్నాలు రాస్తారోకో కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

# పేద కుటుంబానికి పెద్ద పండుగ ఇందిరమ్మ ఇండ్లు

- కాంగ్రెస్ తోనే పేదలకు సొంతింటి కల సాకారం
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట జూన్ 6( ప్రజా తీర్పు )**



పేద కుటుంబానికి పెద్ద పండుగ ఇందిరమ్మ ఇండ్లు, కాంగ్రెస్ తోనే పేదలకు సొంతింటి కల సాకారం అవుతుందని, పేద ప్రజల జీవితాల్లో నేడు అసలైన పండుగ వాతావరనం కనిపిస్తుందని, నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా నేడు శుక్రవారం నాడు నర్సంపేట పట్టణానికి చెందిన, 01,04,14,15,17,18,వార్డుల్లో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు ముగ్గులు పోయించి కొబ్బరికాయలు కొట్టిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు లేని ఊరు ఒక్క గ్రామం కూడా లేదని, పదేళ్లలో పరిపాలించిన బిఆర్ఎస్ పాలకులు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు, పేద ప్రజల సంక్షేమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు, అర్హులకు మాత్రమే ఇళ్లు ఇచ్చేలా ప్రభుత్వ యంత్రాంగం, ప్రత్యేక దృష్టి సారించాలన్నారు, ప్రజా ప్రభుత్వంలో అర్హులకు న్యాయం చేయాలనేదే నా ఆకాంక్షాన్ని, ప్రతిపక్షాల మోసపూరిత మాటలలో పడద్దని అన్నారు, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**వికాసిత్ క్రుషి సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలు**

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్,వేములవాడ జూన్ 06**




ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తల కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ గ్రామీణ మండలం హన్మాజీపేట రైతు వేదిక నందు శాస్త్రవేత్తలు,వ్యవసాయాధికారులు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు,వికాసిత్ క్రుషి సంకల్ప అభియాన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సుస్థిర వ్యవసాయంలో భాగంగా మట్టి పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం, యూరియా వాడకాన్ని ఎలా తగ్గించుకోవచ్చు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం, పచ్చి రొట్ట , పశువుల ఎరువు వాడకం, బిందు సేద్యం, రషీదులను ఎలా భద్రపరుకోవాలి వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో లో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమం ను మే 29 నుండి జూన్ 12 వరకు అనగా 15 రోజులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుంది. దీనిలో భాగంగా శుక్రవారం ఉదయం కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట %డ% వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో హనుమాజీపేట గ్రామం లో కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.అరుణ్ బాబు,డా.పి.మాధవి, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నుండి డా.శ్రుతి, కెవికె నుండి డా.మహేష్ శాస్త్రవేత్త గారు ప్రభాకర్ శాస్త్రవేత్త ఫిషరీస్ శాస్త్రవేత్త మండల వ్యవసాయ అధికారి వినీత, హనుమాజీపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రావు,సెస్ డైరెక్టర్ దేవరాజం ఫజులోద్దిన్, ఏఈవో ఏఎంసీ డైరెక్టర్ శంకరయ్య,వ్యవసాయ కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులు సిద్దార్థ్ రెడ్డి, ప్రజ్ఞ,రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా ల్యాప్ టాప్ అందజేత

- విద్యార్థులు ప్రపంచ స్థాయి జ్ఞానాన్ని పొందాలి
- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 5**

మంచిర్యాల జిల్లా కాసిపెట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన తీగల శ్రీనివాస్ రావు సుజాత ల కుమారుడు ఆశ్రిత్ ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ క్యాంప్ క్యాంప్ కార్యాలయంలో శాలువతో సన్మానించి ల్యాప్ టాప్ ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడే విదంగా చదువులో ముందుకు సాగాలన్నారు. ఉన్నత విద్య ద్వారానే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు.విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. జాతీయ స్థాయి జె ఈ ఈ ఎంట్రెన్స్ ద్వారా మంచి ర్యాంక్ సాధించి సెంట్రల్ యూనివర్సిటీ లో ప్రవేశం పొంది విద్యను అభ్యసిస్తున్న తీగల ఆశ్రిత్ ని భవిష్యత్ లో గొప్ప స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిసి విద్యార్థుల ఉన్నత విద్యను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో వారికి ల్యాప్ టాప్ లను అందజేసిందన్నారు.ఏల్లప్పుడూ విద్యార్థులకు



కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు .అనంతరం కాంగ్రెస్ పార్టీ కాసిపెట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ మాట్లాడుతూ మా మండలం నుండి సెంట్రల్ యూనివర్సిటీ లో విద్యానభ్యసించే ఆశ్రిత్ ని అభినందించారు.అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ని తీగల శ్రీనివాస్ రావు కాసిపెట మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ కాసిపెట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్,ప్రధాన కార్యదర్శి మైదం రమేష్, నాయకులు మెరుగు శ్రీనివాస్, విద్యార్థి తండ్రి తీగల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయనగర్ బస్తీ నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘ అధ్యక్ష కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి.

**కాప్రా ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్):-**



మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయనగర్ బస్తీ నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘ అధ్యక్ష కార్యవర్గానికి నవోదయనగర్ బస్తీలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అధ్యక్షులుగా సింగపాక లింగం, ఉపాధ్యక్షులుగా గొట్టే పోచయ్య, ప్రధాన కార్యదర్శి వేల్పుల రాములు, సహాయ కార్యదర్శి కుందేళ్ళ రాము, కోశాధికారి వేల్పుల అనోక్ (విజయ్), సహాయ కోశాధికారి ముక్క శ్రీనివాస్, ఆర్గనైజర్స్ పులుగు బాలరాజు, మానేపల్లి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు చంద్రమౌళి, ముక్క గిరి, గొల్లూరి ప్రసాద్, పాకాల నరసింహ, చేవెళ్ల శేఖర్, పరిశరాములు, ఉప్పలపల్లి నర్సయ్య, దేవయ్య, శ్రీను, కృష్ణ, కనకయ్య, సిద్ధులు, వెంకటేష్, గణేష్, బోయిని సిద్ధులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, భూపతి అశోక్, కొయ్యడ జయపాల్, హరినాథ్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, తాళ్ళపల్లి లింగం, నవీన్, ఆనంద్, భూపాల్ గౌడ్, బాలరాజు, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ మరియు బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల కు ముగ్గు పోసుకున్న లబ్ధిదారులు

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్ :6: శుక్రవారం:**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి , ధర్మారం ,ఏరియాలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన , పలువురు, లబ్ధిదారులు, ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసి, భూమి పూజ చేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని, లబ్ధిదారులను ,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా. సీనియర్ నాయకులు. దేశిని కోటి మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక కిరాయి ఇంటిలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన అనతి కాలంలోనే ఇల్లు లేని నిరుపేదల కళలను సహకారం చేస్తూ... వాళ్ళ ముఖంపై చిరునవ్వును చూడాలని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీ.సీ. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కు.ఈ ప్రాంత ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి .యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయిని రవి . తాజా మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న. మారేపల్లి బిక్షపతి. పిట్టల శ్వేతా రమేష్. దేశిని రాధా సదానందం. కాంగ్రెస్ నాయకులు ముద్దు మల్ల రవి .పోతుల శ్రీనివాస్ వినయ్ .సునీల్ .తదితరులు పాల్గొన్నారు

## ప్రజలందరి భాగస్వామ్యంతో వన మహోత్సవం లో విరివిగా మొక్కలు నాటాలి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 5**



వన మహోత్సవంలో భాగంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 19.వ వార్డులోని బెల్లంపల్లి బస్తీ పార్క్ లో నిర్వహించిన మొక్కల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల మన మనసు కార్యక్రమంలో భాగంగా 19 వార్డులోని పార్కులో మొక్కలు నాటామని దీనికి పట్టణ ప్రజలందరూ సహకరించి ప్రతి వార్డులో మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది మెప్మా అధికారులు టీఎంసీ దుర్గయ్య సిఈఓ కిషోర్ మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా పార్క్ లో చేర్చా చేదారం ప్లాస్టిక్ వ్యర్థాలను స్వయంగా ఏరిపారేసిన మున్సిపల్ కమిషనర్ అధికారులు సిబ్బంది మెప్మా సిబ్బంది.

# ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పొందేలా ప్రత్యేక శ్రద్ధతో బడి బాట నిర్వహించాలి: జిల్లా కలెక్టర్

- జూన్ 6 నుంచి జూన్ 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహణ
- ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న బోధన వసతులు వివరాలు తల్లిదండ్రులకు వివరించాలి
- బాల కార్మికులను గుర్తించి వారిని పాఠశాలల్లో విద్యార్థులుగా నమోదు చేయాలి
- పాఠశాలల్లో డ్రాప్ ఔట్ నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు
- ప్రభుత్వ పాఠశాలలోని సౌకర్యాలు వసతులు తల్లిదండ్రులకు తెలియచేయాలి
- బడి బాట కార్యక్రమ నిర్వహణపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల, స్టాపర్ జూన్ -06**

జిల్లా వ్యాప్తంగా తేదీ జూన్ 6 నుండి 19 వరకు జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంపొందించడం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి బాల, బాలిక తప్పనిసరిగా పాఠశాలల్లో ఎనరోల్ అయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బడిబాట కార్యక్రమం నిర్వహణ పై కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, అంగన్వాడి ఆయా ఏఎన్ఎం వివోఏలు కలిసి ఒక టీమ్ గా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలల్లో విద్యార్థులుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా బాలికల ఎనరొల్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్ నూతన ఉపాధ్యాయుల ద్వారా అందిస్తున్న మెరుగైన నాణ్యమైన విద్యా బోధన, వసతులు ఉచిత పుస్తకాలు యూనిఫామ్ మధ్యాహ్న భోజనం వివిధ పోటీ పరీక్షలు జేఈఈ నీట్ ఎంట్రన్స్ పరీక్ష కోచింగ్ డిజిటల్ క్లాస్ రూమ్ తరగతులు, విశాలమైన ప్లే గ్రౌండ్ మొదలగు వివరాలు తల్లిదండ్రులకు వివరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాల బాలికలు ఎక్కడ డ్రాప్ ఔట్ కాకుండా చూడాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సైతం బడిబాట కార్యక్రమంలో పాల్గొంటూ బాలికలు ఎక్కడ విద్యకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులకు విద్య పట్ల ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.పదవ తరగతి ముగిసిన తర్వాత కూడా ఇంటర్ చదివేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మండల సూపర్వైజర్ వారి పరిధిలో గల బాలికల పై శ్రద్ధ వహిస్తూ వారు చదువు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పట్టణాలలో వార్డు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ బాల కార్మికులు తప్పకుండా చర్యలు తీసుకోవాలని, పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలలో నమోదు కావాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిశ్రమలు, హోటల్స్, ఇట్టుక బట్టిలను తనిఖీ చేసి ఎవరైనా బాల కార్మికులు కనిపిస్తే వారిని వెంటనే పాఠశాలల్లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. వలస కూలీల పిల్లలు సైతం పాఠశాలలో నమోదయ్యేలా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీల కింద నమోదై జాబ్ కార్డ్ కలిగిన ప్రతి కుటుంబంలో పిల్లలు చదువు కుంటున్నారో లేదో పరిశీలించాలని, పిల్లలు చదువుకొని పక్షంలో వెంటనే వారిని ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులుగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, జిల్లా వైద్య అధికారి రజిత ,విద్యాశాఖ అధికారులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వెల్ఫేర్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మృతు రాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**నర్సంపేట జూన్ 6 ప్రజాతీర్పు**

ఖానాపూర్ మండలం లోని మంగళారిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాజకీయ నాయకులు మక్కా వేంకన్న తల్లి మక్కా ఎల్లమ్మ 2025 06 05 నాడు మరణించడం జరిగింది.... వారి కుటుంబాన్నికి ప్రగాఢ సానుభూతి తెలిపిన బిఆర్ఎస్ నాయకులు. ఒడిసిఎంఎస్ చైర్మన గుగులోతూ రామస్వామినాయక్,ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నర్సయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ భూక్యా వెంకన్న, పి ఏ సి ఎస్ డైరక్టర్ భూష బోయిన రాజు, మాజీ ఉప,సర్పంచ్ దెబ్బేట ఉపేందర్,మేకల శ్రీను, బోల్లు మురళీ,గొంది నరసయ్య,మక్కా వీరభద్రం, మక్కా రాములు దూడయ్య ,మేకల కేశవులు, తోట హరిప్రసాద్,మాలోత్ లింగయ్య నాయక్,రామ్మూర్తి,బత్తుల శ్రీను,కుటుంబాన్ని ఓదార్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతి

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 6**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ ప్రాంతంలో పెద్ద సంఖ్య లో మావోయిస్టుల క్యాడర్ ఉన్నట్లు నిఘా సమాచారం మేరకు సైనిక దళాల ఆపరేషన్ మావోయిస్టులు, ఉమ్మడి దళాల మధ్య ఉదయం నుంచి ఎదురుకాల్పులు ఈ మేరకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోల అగ్ర కమాండర్ నేత సింహాచలం అలియాస్ సుధాకర్ మృతి మావోయిస్టు అగ్ర నేత సుధాకర్ తలపై రూ.50 లక్షల రివార్డు సుధాకర్ స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 5**

మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెన్నూర్ మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను చెన్నూర్ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ: ఇళ్ల కల ప్రతి పేద కుటుంబానికి ఉండే గొప్ప కల. అందులో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా మేము కట్టుబడిగా పనిచేస్తున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలి, అందుకే వీలైనంత త్వరగా ప్రొసీడింగ్స్ అందజేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవో, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఆకెనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రామసభ

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 6**

తెలంగాణ రాష్ట్రం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి గ్రామపంచాయతీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజున ప్రభుత్వ పాఠశాలలో గ్రామసభ నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మన బడి మన బాధ్యత అన్న నినాదంతో ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ బడిని కాపాడుకోవాలని గ్రామ ప్రజలకు విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు మరియు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడి బాట కార్యక్రమంలో ఉపాధ్యాయులతో కలిసి పిల్లలను చేర్పించుటలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి జేరిపోతుల, ఉపాధ్యాయులు కె జ్యోతి, ఎ సునీల్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోకల వనిత, అంగన్వాడి టీచర్స్ పద్మ , సత్యమ్మ, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు,



## చర్లపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**చెర్లపల్లి ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్):-**

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం చర్లపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించారు. టెర్మినల్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సిన రోడ్లు, పార్కింగ్ ,వ్యాపార సముదాయాలు వంటి అంశాలపై మాట్లాడారు.స్టేషన్ లో సరైన వసతులు లేక చాలా ఇబ్బంది అవుతుంది అని , విద్యుత్ దీపాలు లేక అలాగే చుట్టూ పక్కల వారికి ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన చర్లపల్లి రైల్వే స్టేషన్ మరమ్మతులు త్వరగా చేయాలని అలాగే గాలివానకు దెబ్బతిన్న చర్లపల్లి రైల్వే స్టేషన్ కి జరుగుతున్న మరమ్మతు పనులను వేగవంతం చేయాలనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# "శుక్రవారం సభ" భేష్

## కరీంనగర్ కలెక్టర్ ను అభినందించిన మంత్రి సీతక్క


**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 6)**

కరీంనగర్ జిల్లాలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శుక్రవారం సభ మంచి కార్యక్రమమని, మహిళా సమస్యల పరిష్కార వేదికగా ఉన్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని పంచాయతీరాజ్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణపై హైదరాబాద్లోని రాజేంద్రనగర్ లో గల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఈనెల 4, 5న "మేధో మథన సదస్సు" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు సంబంధించిన మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు అభివృద్ధి ప్రగతి నివేదికను వివరించగా కరీంనగర్ జిల్లాలో అమలు చేస్తున్న "శుక్రవారం సభ" గురించి కరీంనగర్ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మహిళల ఆరోగ్యం, పోషకాహార స్థితిని మెరుగుపరిచేందుకు, వివిధ సామాజిక సమస్యల పరిష్కారానికి ఈ సభ ఏ విధంగా ఉపకరిస్తుందో తెలియజేశారు. "మేధో మథన సదస్సు"కు హాజరైన మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క, ప్రభుత్వ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ శుక్రవారం సభ ప్రజెంటేషన్ ను తిలకించి అభినందించారు. శుక్రవారం సభను అన్ని జిల్లాల్లోనూ అమలు చేస్తే మంచి ఫలితాలొస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం సభ విధివిధానాలను, రాష్ట్రంలో అమలు చేసేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సిడిపిఓలు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయిని కలెక్టరేట్లో శుక్రవారం సత్కరించారు.

# సర్పంచ్ గా పోటీ చేస్తా

## టీఆర్ఎస్ సీనియర్ నేత సుకుమార్

**భీమదేవరపల్లి, జూన్ 6( ప్రజా తీర్పు విలేఖరి)**



హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ బాబు ఆదేశిస్తే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో నిలబడడానికి సిద్ధంగా ఉన్నట్టు టిఆర్ఎస్ సీనియర్ నేత బొల్లంపల్లి సుకుమార్ తెలిపారు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ లో సుకుమార్ శుక్రవారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని సుకుమార్ జోష్యం చెప్పారు. తాను గట్ల నర్సింగాపూర్ గ్రామ అధ్యక్షుడిగా పనిచేస్తూనే కుల మత రహితంగా పనిచేస్తున్నానని మిగతా పార్టీల కార్యకర్తలు కూడా తాను ఎన్నికల్లో నిలబడితే స్వచ్ఛందంగా సహకరిస్తారని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ అనుకూలిస్తే తాను బరి లో ఉంటానని నిరుపేదలకు, బడుగు బలహీన వర్గాలకు సేవ చేయడమే తన వంతు కృషిగా పనిచేస్తానని సుకుమార్ స్పష్టం చేశారు.




# మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్

**నర్సంపేట జూన్ 6 ప్రజాతీర్పు**

సిపిఎం వరంగల్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నర్సంపేట పట్టణం లోని గ్రీన్ రిసార్ట్స్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి రంగయ్య అధ్యక్షతన ప్రారంభం కావడం జరిగిందీ. ఈ తరగతులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ పాలడుగుల భాస్కర్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడి అధికారం లోకి వచ్చిన తరువాత మతం పేర ప్రజల మధ్య చీలికలు తీసుక వచ్చి, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతు తన అధికారాన్ని కాపాడుకుంటున్నాడనీ అన్నారు, ఒక వైపు దేశంలో ప్రజలు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని,చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారు అని, మోడి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల మోడీ ప్రభుత్వము పై వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించుటకు హిందూ ముస్లిం మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా విద్వేషాలు రెచ్చగొట్టి కేంద్రంలో మోడి తన అధికారాన్ని నిలబెట్టడానికి ప్రయత్నిస్తున్నాడని, కేంద్రం లోని మోడీ ప్రభుత్వము అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి పోరాటల్లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ ఈసంపెల్లి బాబు, నలిగంటి రత్నమాల, భూక్య సమ్మయ్య, ముంజల సాయిలు కొరబోయిన కుమారస్వామి, నమిండ్ల స్వామీ, హన్మకొండ శ్రీధర్, ఆరూరి కుమార్, బోల్ల సాంబయ్య ఎండీ బషీర్.దుర్గన్న , యారా ప్రశాంత్, మండల, పట్టణ కమిటి, ఏరియా కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేవపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికల ప్రకటన వాయిదా

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 6**



మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికల ప్రకటన వాయిదా పడింది ఎన్నికలకు సంబంధించి గురువారం ఆదిలాబాద్ %ణూజ% కార్యాలయంలో సమావేశం నిర్వహించారు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీగా కార్మికులు తరలి వెళ్లారు %ణూజ% సెలవుల్లో ఉన్నందున ఎన్నికల తేదీ వాయిదా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు అందుకు కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీదేవి భూదేవి కళ్యాణ వెంకటేశ్వరా స్వామి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు





- ఘనంగా 108 శత ఘటభిషేకం......
- వేలాది మంది భక్తులతో కిటకిటలాడిన దేవాలయం

**నేరెడ్ మెట్ ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్) జూన్ 06**

అత్యంత వైభవోపేతంగా శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత నాలుగు రోజులుగా తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శ్రీ బాలాజీ టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బ్రహ్మోత్సవాల ముగింపు రోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. తృతీయ వార్షికోత్సవ వేడుకలు శ్రీ బాలాజీ టెంపుల్ ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో స్థానాచార్యులు ఊ. వే. ప్ర ధరూరి మురలీదరా చార్యులు, ప్రధాన అర్చకులు ఊ. వే. శ్రీహరా చార్యులు చేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు వేదమంత్రాలు, ప్రత్యేక పూజలతో ఉత్సవ వేడుకలు భక్తులను మహిమరపించేలా నిర్వహించారు.. మొదటి రోజు విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యహవాచనం అంకురార్పణ, గరుడ ఆదివాసము, తీర్థ ప్రసాదలతో ఉత్సవ వేడుకలు మొదలయ్యాయి. రెండవ రోజు అఖండ దీపారాధన,యాగ శాల ప్రవేశం, ద్వార తోరణం, చతుష్టానార్చన, మూర్తి కుంభ ఆరాధన, అగ్ని ప్రతిష్ట,మూల మంత్ర హావనం, సకల కార్యసిద్ధి కొరకు విశ్వక్సేన, తదితర కార్యక్రమాలతో ఉత్సవాలు మొదలయ్యాయి. నిత్యం వేలాది మంది భక్తులు దేవుని తీర్థప్రసాదాలు అందుకుని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా శ్రీదేవి భూదేవి కళ్యాణ వెంకటేశ్వర స్వామి ని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం 6 గంటల నుంచి నిత్య సేవా కాలం, ద్వారా తోరణ ధ్వజ కుంభ ఆరాధన, మూల మంత్ర హవనం, ఆదిత్య హృదయ హవనం, భక్తుల ఆయురారోగ్యాలు బాగుండేందుకు మన్యుసూక్త హవనం, యాగశాల బలిహరణం, మహా పూర్ణాహుతి, 108 కలషాలతో స్వామివారికి శత ఘటాభిషేకం లతో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వేడుకలు ముగిసాయని ఆలయ కమిటీ పేర్కొన్నది. గత నాలుగు రోజులుగా నిత్యం అన్నదానం,ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు జరిగాయి. నిత్యం హోమాలతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది.దాదాపు పదివేల మంది భక్తులు స్వామివారిని గత నాలుగు రోజుల నుంచి దర్శించుకున్నారు. శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం తృతీయ ఉత్సవ వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్ గుబ్బ మహేష్, అధ్యక్షులు ఇల్లందుల సంతోష్, ప్రధాన కార్యదర్శి యం సాని శ్రీనివాస్, ప్రాజెక్టు చైర్మన్ గుంత సాంబమూర్తి, కోశాధికారి అత్తిలి ప్రవీణ్, వైస్ చైర్మన్ తుమ్మనపల్లి జగదీశ్వర్ ల ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవ ముగింపు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని వేలాది మంది భక్తులు పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులను పొందారు. నిత్యం కల్యాణ వెంకటేశ్వర స్వామి వేద పండితులతో పూజలు అందుకుంటూ స్థానిక ప్రజలకు ఆశీస్సులు అందిస్తూ సైనిక్పురి వినోబా నగర్ లో ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిత్యం భక్తులతో కిటకిట లాడుతుంది.

# నెన్నెల ఆత్మ కమిటీ చైర్మన్ గా ఒడ్డెటి హనుమంతు ఏకగ్రీవ ఎన్నిక

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వేంకటేష్ జూన్ 6**




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజక వర్గం నెన్నెల మండల కేంద్రంలోని రైతు వేదికలో" నిర్వహించిన ఆత్మ కమిటీ ఎన్నికల్లో నెన్నెల కన్నెపల్లి భీమిని వేమనపల్లి మండలాల ఆత్మ కమిటీ సభ్యులందరూ కన్నెపల్లి మండలంలోని నాయకన్ పేట గ్రామానికి చెందిన ఓడ్డెటి హనుమంతు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆత్మ కమిటీ చైర్మన్ ఓడ్డెటి హనుమంతు మాట్లాడుతూ. ఈ ఎన్నికకు సహకరించిన బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ గారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవరపు నర్సింగరావు కి రుద్రభట్ల సంతోష్ కి బొమ్మెన హరిష్ గౌడ్ కి నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు మల్లేష్ కి, కన్నెపల్లి మండల అధ్యక్షులు పప్పుల రామాంజనేయ కి,భీమిని మండల అధ్యక్షులు గాదం లక్ష్మీనారాయణ కి ,వేమనపల్లి మండల శాబీర్ ఆలీ కి, మండలాల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులకి, కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ప్రజా, ప్రతినిధులకి, అధికారులకి, రైతులకు ధన్యవాదాలు తెలిపారు.

# టైగర్ జోన్ ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 6**



తిర్యానీ మండలం పంగిడి మధుర తుంరం.గోపాల్ మాజీ సర్పంచ్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న టైగర్ జోన్ చట్టం చాలా ఇబ్బందులకు గురిచేస్తుంది. ఆదిలాబాద్ అంటేనే అడవులు ఆదీవాసులున్న జిల్లా అని అందరికి తెలుసు.ఇక నుండి ప్రజలను బయటకు పంపి,పులుల సంరక్షణ కేంద్రాలను మరింత విస్తృతంగా పెంచాలని చూస్తున్న కేంద్రం ఇది దుర్మార్గమైన చర్య దీనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం చాలా సందర్భాలలో గౌరవ మినిష్టర్ సితక్క మేడం ఫారెస్ట్ అధికారులను హెచ్చరించిన వారు మారడం లేదు. పోడు వ్యవసాయం చేస్తున్న రైతులను చాలా కష్టపెడుతున్నారు. శతాబ్దల నుండి ఆడివిని నమ్ముకొని జీవిస్తున్న ప్రజలు ఇప్పుడు ఈ చట్టాల వల్ల చాలా నష్టం జరుగుతుంది పులుల కోసం సంరక్షణ కేంద్రాలను నిలిపి వేసి అడవిని నమ్ముకొని సంస్కృతి, సంప్రదాయం అన్నింటిని దూరం చేసే ఈ కేంద్ర ప్రభుత్వ చట్టం ఆదివాసుల మనుగడను లేకుండా చేసే ప్రయత్నం చేస్తోంది .వెంటనే ఈ చట్టాలను రద్దు చేయాలి లేని యెడల దశల వారీగా ఉద్యమాలు,ధర్నాలు,రాస్తా రోకులు చేస్తామని హెచ్చరిస్తున్నాము. తూరం గోపాల్ మాజీ సర్పంచ్ మంగిడి మదార

# ఉత్తమ్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్

**మల్కాజ్గిరి ప్రజా తీర్పు (వినోద్):-**



మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సలహా సూచనల మేరకు ఉత్తమ్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ తెలిపారు. శుక్రవారం ఉత్తంనగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు రాము యాదవ్ కు వినతి పత్రం సమర్పించారు. స్పందించిన రాము యాదవ్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత ల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ్ నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు విజయకుమార్, టిఎన్ సాయికుమార్, బెనర్జీ తదితరులున్నారు.

# మహోన్నతమైన వ్యక్తి చంద్ర రాజేశ్వరరావు

## సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 6 )**



స్వతహాగా భూస్వామ్య కుటుంబంలో జన్మించినా నిరంతరం పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పని చేస్తూ కుటుంబంలో తన వాటాకు వచ్చిన భూములను పేదలకు పంచిన గొప్ప మహోన్నతమైన నాయకుడు చంద్ర రాజేశ్వరరావు అని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కొనియాడారు. శుక్రవారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు 111వ జయంతిని పురస్కరించుకొని రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 1914 జూన్ 6న ఆనాటి మద్రాస్ రాష్ట్రంలో నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లాలో భూస్వామ్య కుటుంబంలో జన్మించిన రాజేశ్వరరావు తన చిన్నతనం నుండే పేద ప్రజలు పడుతున్న బాధలను గుర్తించి వారి శ్రేయస్సుకోసం పనిచేయాలని గొప్ప సంకల్పంతో ఆనాడు ఆంధ్ర మహాసభ కు నాయకత్వం వహించారని అన్నారు. హైదరాబాద్ రాష్ట్రంలో నిజాం నవాబు పరిపాలన అంతం కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి మద్దతుగా నిలిచాడని, భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి దేశవ్యాప్తంగా పర్యటించి పార్టీ అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంతా ధారబోశారని తెలిపారు. 28 సంవత్సరాలు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, ప్రజలకు ఎక్కడ ఏ ఆపద వచ్చినా ఏ విపత్కరమైన పరిస్థితులు ఎదురైనా తోడ్పాటునంది%శీ%చి అండగా నిలిచేందుకు సీపీఐలో ఉన్న చురుకైన కామ్రేడ్స్ ను ఎంపిక చేసి జన సేవాదళ్ ను స్థాపించారని తెలిపారు. ఎంతో నీతి,నిజాయితీ , క్రమ శిక్షణతో నిరాడంబరమైన జీవితాన్ని గడిపిన ఉన్నత విలువలు గల వ్యక్తి రాజేశ్వరరావు అని, పార్టీ కార్యాలయాల్లోనే ఆయన జీవించి సామాన్య కార్యకర్తల లాగా అందరితో కలిసి మెలిసి ఉన్నారని అన్నారు. కుటుంబంలో తనకు వాటాగా వచ్చిన వందల,వేల ఎకరాల భూములను పేదలకు పంచి వారిని ఆదుకున్న మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. అలాంటి మహనీయుని ఆశయాలను లక్షయాలను నెరవేర్చిన నాడే ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించినట్లు అవుతుందని, రాజేశ్వరరావు నడిచిన బాటలో నడిచేందుకు నేటితరం సిపిఐ శ్రేణులంతా కంకణబద్దులు కావాలని పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి,బూడిద సదాశివ నగర నాయకులు మామిడిపల్లి హేమంత్ కుమార్, సాంబయ్య,సంపత్,సందీప్ రెడ్డి,వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# 'బడిబాట'ను విజయవంతం చేయాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీల్లో నమోదు శాతం పెంచాలి
- తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి
- పాఠశాల ప్రారంభం రోజే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 6)**



బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మండల విద్య అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బందితో బడిబాట, అంగన్వాడి బాట కార్యక్రమం పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6 నుండి 19 వరకు బడిబాట నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు బడిబాట కార్యక్రమంలో చేపట్టాల్సిన అంశాల్ని తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి గ్రామంలో బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో, ఆరేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించేట్లు చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గురించి తెలియజేయాలని, విభిన్న రంగాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను, వారు రాణిస్తున్న తీరును వివరించాలని సూచించారు. అంగన్వాడీలో కొత్త సిలబస్ ప్రకారం శిక్షణ పొందిన టీచర్ల ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, చక్కటి ప్లే స్కూల్ మెటీరియల్ తో పాటు, యూనిఫామ్, పోషకాహారం వంటివి అందజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీ విస్తృత సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి చిన్నారులను అంగన్వాడిలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాలల్లోని సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేయా లని అన్నారు. ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్ ప్రదర్శన, కరపత్రాల పంపిణీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని అన్నారు. విద్యావాహిని వాహనాల ద్వారా, వివిధ రకాల ప్రసారమాధ్యమాల ద్వారా విద్యాశాఖ సేవలు ప్రతీ ఇంటికి చేరే విధంగా ప్రచారం చేయాలని సూచిం చారు. విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా సమిష్టిగా కృషి చేయా లని సూచిం చారు. పాఠశా లల్లో మౌలిక సదుపాయాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలకు యూని ఫామ్, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్స్ ఇప్పటికే మండలాల నుండి పాఠశాలలకు చేరాయని, పాఠశాల ప్రారంభం రోజు ప్రతి విద్యార్థికి అందించాలని సూచిం చారు. అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసి అర్హత కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్చుకునే విధంగా ఐసిడిఎస్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని అన్నారు. బడి ఈడు పిల్లలు, బడి మానేసిన దీర్ఘకాలికంగా బడికి రాని పిల్లలను గుర్తించి స్వయం సహాయక సంఘాల సాయంతో ప్రభుత్వ పాఠశాలలో వారిని నమోదు చేయించాలని అన్నారు. ఐదు నుండి 14 సంవత్సరాల బడి బయట పిల్లలను గుర్తిం చాలని, బాల కార్మికులను గుర్తించి వెంటనే పాఠశాలలోని చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధి కారి మొండయ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి ఆంజనేయులు, సిడిపిఓలు మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన మూడు సంవత్సరాల పాపను తల్లిదండ్రుల వద్దకు చేర్చిన మందమర్రి బ్లూ కోల్ట్ పోలీసులు



**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జోన్ 6**

మంచిర్యాల జిల్లా మందమర్రి పచ్చిక రాజు, పచ్చిక జమున %జూ×% చర్చి, మార్కెట్ లో గల వారి కుమార్తె మూడు సంవత్సరాల ఆరాధ్య వాళ్ళ అమ్మ ఇంట్లో పని చేసుకుంటూ ఉండగా సుమారు మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఇంటి ముందర ఆడుకుంటూ, తప్పిపోయి మందమర్రి మార్కెట్ లోని సాయిబాబా గుడి వద్దకు రాగా పాపను గమనించిన స్థానికులు పాపా వివరాలు తెలుసుకోనగా పాప వివరాలు తెలుపకపోయేసరికి స్థానికులు డయల్ 100 కు ఫోన్ చేయగా బ్లూ కోర్టు కానిస్టేబుళ్లు చిరంజీవి, శ్రీనివాస్ లు పాప యొక్క తల్లిదండ్రుల గురించి చుట్టుపక్కల ఏరియాలలో వేతగా ఎలాంటి ఫలితం లేకపోయేసరికి, మందమర్రి ఎస్సై ఆదేశాల మేరకు పాప యొక్క ఫోటోను సోషల్ మీడియాలో స్థానిక వాట్సాప్ గ్రూపులలో షేర్ చేయగా, పాప తల్లిదండ్రులకు ఈ విషయం తెలిసి పోలీస్ స్టేషన్ కు రాగా, ఆరాధ్యను వాళ్ళ తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించడం జరిగిందని మందమరి ఎస్సై తెలిపారు

# అల్లునూర్ సి ఓ ఈ ని తరలిస్తే ప్రభుత్వం పైన యుద్ధమే




**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్**

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 6)**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట అల్లునూర్ సిఓఈ ని తరలించ వద్దని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ అల్లునూరు లో ఉన్నటువంటి సెంట్రల్ ఆఫ్ ఎక్సెన్స్ ను తరలించడం విద్యా వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నట్టు పక్కాగా స్పష్టంగా కనిపిస్తుందని వారు అన్నారు. విద్యార్థులకు నాణ్యత కలిగిన ఉత్తమ చదువులను దూరం చేసే కుట్రలో భాగంగానే సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ తరలించడం, గురుకుల విద్యార్థులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిని నీ సస్పెండ్ చేయాలి. అదేవిధంగా ప్రభుత్వ గురుకులాలను కాపాడుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉందని వారు అన్నారు. ఉత్తర తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా మంచి మార్పులు సాధిస్తున్నటువంటి గురుకులన్నీ తరలిస్తుంటే ఇక్కడున్న ప్రజా ప్రతినిధులు ఏ మాత్రం కూడా వారు స్పందించడం లేదు కరీంనగర్ జిల్లా విద్యా కేంద్రంగా ఉన్నది దానిని విద్య లేకుండా చేయాలని చూస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం పోవడానికి తగ్గించుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటాలకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం సన్నదమవుతుందని తెలియజేశారు. అలుగునూర్ లోని బైపిసి కోర్సుని తీసివేయడం ఎంతవరకు సమంజసం అని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కరీంనగర్ కలెక్టర్ పమేల సత్పతి గారికి పదేపదే వినతి పత్రాలు విన్నవించుకున్నా గాని ఏమాత్రం కూడా స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. అలుగునూరు సిఓఈ నీ విద్యార్థులను తరలించవద్దు అని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల లను ఎత్తివేయడం మరియు విద్యార్థులు చదువులకు దూరం అవుతారు మరియు బైపీసీ కోర్సును ఎత్తివేయడం విద్యార్థుల్లో మనోధైర్యాన్ని కోల్పోవడం గాక కరీంనగర్లో మంచి కోర్సును తీసివేసే ప్రక్రియ ప్రభుత్వం స్పష్టంగా కనిపిస్తుంది. గురుకులాలను ఎత్తివేయడాన్ని మరియు అల్లునూరు సిఓఈని తరలించడాన్ని పూర్తిగా విరమించాలని వారు కోరారు లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పైన యుద్ధం చేస్తాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో లిఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, అక్షయ్, సున్నిత్ టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు, జిల్లా నాయకులు సదిరపు శంకర్, టి జి పి ఏ పెద్దపల్లి జిల్లా ఇంచార్జీ సిలుముల సంజీవ్, జిల్లా నాయకులు దేవి రాజేందర్, లంక దాసరి భాస్కర్, పేరెంట్స్ గాజుల నర్సయ్య, నాయికిని సదయ్య, గొల్లమాడ లక్ష్మణ్, కాశిపేట శ్రీకాంత్, కోట స్వరూప, పుప్పాల భాగ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డితో మీనాక్షి నటరాజన్ కీలక భేటీ

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో జూన్ 6)**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు. జుబ్లిహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో వారు సమావేశమయ్యారు.గత పది రోజులుగా పార్టీ నేతలతో మీనాక్షి వరుస సమీక్షలు నిర్వహించారు. పార్టీ నేతల అభిప్రాయాలను సీఎం రేవంత్ రెడ్డితో మీనాక్షి నటరాజన్ చర్చించారు. పార్లమెంట్ నియోజక వర్గాలకు సంబంధించి.. అలాగే అసెంబ్లీకి సంబంధించి నేతలతో ఉమ్మడి జిల్లాలకు కొంతమందిని అబ్జర్వర్స్‌ను నియమించారు. వారందరితో వరుసగా పది రోజులపాటు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ విషయాలన్నీ రేవంత్ రెడ్డికి మీనాక్షి వివరించారు.

### సమస్యలు చెక్ పెట్టే దిశగా చర్యాలు

ఇంకా మీనాక్షి నటరాజన్ సమీక్షల్లో చాలా మంది నేతలు జిల్లాలు, నియోజకవర్గాల్లో ఒక నేతపై మరొక నేత ఫిర్యాదులు చేసుకున్నారు. దాంతో పాటు ఆధిపత్యపోరుకు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి జిల్లాలు, నియోజకవర్గాల్లో నేతలు సోషల్ మీడియాలో చాలా వీక్‌గా ఉన్నారని, చాలా మందికి సోషల్ మీడియాపై అవగాహన లేదని, ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు సంబంధించి వివరాలు తెలియవని, వాటిపై వారికి అవగాహన లేకపోవవడంతో జనాలకు




వివరించలేకపోతున్నారని మీనాక్షికి ఫిర్యాదులు అందాయి. అన్ని విషయాలను ఆమె సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. ఈ సమస్యలన్నింటికి పరిష్కార మార్గాలు చూపవలసిందిగా ఆమె సీఎంను కోరారు. అలాగే కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నేతల వల్ల పాత నేతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని దీనికి చెక్ పెట్టాలని మీనాక్షి నటరాజన్ భావిస్తున్నారు. వీటన్నింటికి సంబంధించిన విషయాలను సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

### సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

కాగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతినెలా రెండుసార్లు కేబినెట్? సమావేశాలు నిర్వహించనుంది. 15 రోజులకోసారి మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి నిర్ణయించారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం లేకుండా వేగం పెంచాలని.. అందుకే రెండు మూడు నెలలకోసారి కాకుండా క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా కేబినేట్?లో సమీక్ష చేయాలని నిర్ణయించారు. మంత్రులతో ఎప్పటికప్పుడు చర్చించేందుకు వీలుగా రెండు వారాలకోసారి మంత్రి వర్గ సమావేశం ఉండేలా ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారం రోజున మంత్రివర్గ సమావేశం నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నారు. కాగా ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటి వరకు 17 సార్లు కేబినేట్? భేటీలు జరిగాయి.




## నెన్నెల ఆత్మ కమిటీ చైర్మన్ గా ఓడ్డెటి హనుమంతు ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి దండే భూమన్న 06 జూన్ 2025**

నెన్నెల మండల కేంద్రంలోని "రైతు వేదికలో" నిర్వహించిన ఆత్మ కమిటీ ఎన్నికల్లో నెన్నెల కన్నెపల్లి భీమిని వేమనపల్లి మండలాల ఆత్మ కమిటీ సభ్యులందరూ కన్నెపల్లి మండలంలోని నాయకన్ పేట గ్రామానికి చెందిన ఓడ్డెటి హనుమంతు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆత్మ కమిటీ చైర్మన్ "ఓడ్డెటి హనుమంతు" మాట్లాడుతూ... ఈ ఎన్నికకు సహకరించిన బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవరపు నర్సింగరావు రుద్రభట్ల సంతోష్ బొమ్మెన హరిష్ గౌడ్ నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు మల్లేష్ , కన్నెపల్లి మండల అద్యక్షులు పప్పుల రామాంజనేయ ,భీమిని మండల అద్యక్షులు గాదం లక్ష్మీనారాయణ ,వేమనపల్లి మండల శాబీర్ ఆలీ , మండలాల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులకి, మండలాల పార్టీ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పజా,ప్రతినిధులకి,అధికారులకి,రైతులకు ధన్యవాదాలు తెలిపారు.




## సైబర్ కేటగాళ్ల బారినపడి మోసపోయిన software ఉద్యోగి

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 6**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన యువతి %ుజూ% లో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తుంది గత కొంతకాలం నుంచి సెలవుల్లో ఇంట్లో ఉండగా %షశీటీని టతీశీఎ ష్ట్రశీఎవ వాఅశ్రీఱఅవ జీశీఎ% గురించి చూస్తూఉండగా, సోషల్ మీడియా ప్లాట్ఫారం ద్వారా పరిచయమైన సైబర్ నేరస్తులు తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చు అని ఆశ చూపి, టాస్కులు చేయడంవల్ల డబ్బులు సంపాదించవచ్చు అని తెలిపి మొదటగా కొంత లాభం ఆశ చూపారు, ఆ తర్వాత ప్రీపెయిడ్ టాస్కుల పేరిట సైబర్ నేరస్తులు చేతిలో పడి మొత్తం 2,30,000/-వేల రూపాయలను బాధితురాలు పోగొట్టుకున్నాది . ఈ విషయంపై బాధితురాలి ఫిర్యాదు మేరకు మందమర్రి ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇంటర్ విద్యార్థుల సమస్యలు పరిష్కారించాలి - జార్జిరెడ్డి

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖా అధికారి (DIEO) కార్యాలయంలో జార్జి రెడ్డి PDSU వినతి పత్రం**



**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 6)**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపా యాలు మెరుగు పరచాలని, నిబంధనలు పాటించని ప్రైవేటు, కార్పోరేట్ జూని యర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జార్జి రెడ్డి పి.డి.ఎస్. యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఇంట ర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో సూపర్డెంట్ శ్రీనివాస్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా జార్జిరెడ్డి %ూణుాఖ% కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్ మాటాడుతూ తెలంగాణలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం ఆయన కానీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలు నిబంధనలు పాటించడం లేదని అన్నారు. నిబంధనలు పాటించని ప్రైవేటు, కార్పోరేట్ విద్యా సంస్థలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నూతన విద్యా సంవత్సరం లో అయినా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి స్థాయిలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పోరేట్ జూనియర్ కాలేజీలు అనుమతులు లేకుండా వేరు వేరు బిల్డింగులలో క్లాసులు నిర్వహిస్తున్నారనీ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో త్రాగు నీరు కోసం మినరల్ వాటర్ వసతి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు వంటి కనీస వసతులు కల్పించాలని అన్నారు. సైన్స్ కోర్సు విద్యార్థులు అవసరాలకు తగిన విధంగా ప్రాక్టికల్స్ కోసం కెమికల్స్ ను పూర్తి స్థాయిలో అదుబాటులో ఉంచాలని అన్నారు. ఒకేషనల్ కోర్సు విద్యార్థుల విద్యా అవసరాలకి తగిన విధంగా వర్క్ష షాప్స్ వసతి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల అన్ని రకాల సమస్యలు సకాలంలో పరిష్కరించాడానికి జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు దృష్టి కేంద్రీకరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి %ూణుాఖ% జిల్లా కమిటీ నాయకులు రత్న నరేష్, నాగేందర్, బత్తుల అనిల్, కార్తీక్,నవీన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో బిజెపికి లాభం చేకూర్చే యత్నం

- డివిజన్ల పునర్విభజన సాకుతో ముస్లింలు, దళితుల ఓట్లు చీల్చేశారు
- పాత ప్రాతిపదికనే ఈడివిజన్లను కొనసాగించాల్సిందే
- డివిజన్ల పునర్విభజనపై జిల్లా కలెక్టర్‌కు విన్నవిస్తాం
- అవసరమైతే కోర్టుకు వెళ్లేందుకు ఎంఐఎం వెనుకాడదు
- ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 6)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కరీంనగర్ లో మాత్రం బీజేపీ కనుసన్నల్లో మున్సిపల్ డివిజన్ల పునర్విభజన జరిగినట్లు పలు అనుమానాలు తలెత్తుతున్నాయని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో సంచలన ఆరోపణలు చేశారు. డివిజన్ల డీలిమిటేషన్ పేరుతో మెజారిటీ దళితులు ముస్లింల ఓట్లను ఇతర డివిజన్లలో ఒకరికి ఒకరు కలవకుండా ఛీల్చేశారని అయన ఆరోపించారు. ఇది బిజెపి పార్టీకి లాభం చేకూరడం కోసం మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గెలవడం కోసం చేసిన కుట్రగా అభివర్ణించారు. దళితులు ముస్లింలు కార్పొరేటర్లుగా గెలిచి మున్సిపల్ లో అడుగు పెట్టకూడదనే దురాలోచనతో బిజెపి పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో లాభపడాలనే కార్యాచరణ ఇప్పటినుంచే మొదలుపెట్టిందని విమర్శించారు. ఎంఐఎం డివిజన్లలో దళితులు, ముస్లింలు మెజారిటీగా ఉన్న డివిజన్లను ముక్కలు చేయడం వెనుక ఎవరి హస్తము ఉందని ప్రశ్నించారు. బిజెపి కనుసన్నల్లో మున్సిపల్ డివిజన్ల పునర్విభజన జరిగినట్లు తమ అనుమానాలకు ఈ అంశాన్ని పరిశీలిస్తే బలం చేకూరుస్తోందని దుయ్యబట్టారు. బిజెపికి అనుకూలంగా చేశారనే ఆలోచన ప్రజల్లో రాకుండా దొంగే దొంగ అన్నట్లు ఎంఐఎం పార్టీపై బిజెపి నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. 34, 54, 45, 47, 43, 26 డివిజన్లను ఏప్రాతిపదికన ముక్కలు చేశారని ఇది కేవలం కుట్రతో ఎంఐఎం పార్టీ గెలవకుండా అడ్డుకోవాలన్న బిజెపి ఆలోచన విధానం అమలు చేయడంలో ఏ అధికారుల పాత్ర ఉందో గమనించి వారిని సస్పెండ్ చేయాలని, పాత ప్రాతిపదికనే డివిజన్లను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. డివిజన్ ల పునర్విభజనలో మార్పులు చేర్పులు స్వల్పంగా ఉండటం చూశాము కానీ ఏకంగా ఒక డివిజన్ కు సంబంధించిన ఓట్లను సంబంధంలేని డివిజన్ కు కలపడం వెనుక బిజెపికి లబ్ది చేకూర్చే ఉద్దేశం తప్ప మరొకటి లేదన్నారు. డివిజన్ల పునర్విభజనపై జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని అందిస్తుందని, అవసరమైతే కోర్టుకు వెళ్లేందుకు ఎంఐఎం పార్టీ వెనుకాడ బోధని పేర్కొన్నారు. తమ పార్టీ కార్పొరేటర్లు ఆయా డివిజన్లకు సంబంధించి తమ అభ్యంతరాలను మునిసిపల్ కమిషనర్ కు అందజేశారని చెప్పారు. గతంలో టిఆర్ఎస్ పార్టీతో పొత్తు కారణంగా తాము ముస్లింల ఓట్లు దళితుల ఓట్లు ఉన్న చోట పోటీ చేయకుండా ఉన్నామని ప్రస్తుతం ఈ డివిజన్లు సైతం రూపురేఖలు మారిపోయి, ఎంఐఎం పోటీ చేయకుండా మారిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు పాత పద్ధతిలోనే డివిజన్ల పునర్విభజనను కొనసాగించాలని లేనిపక్షంలో ఎంఐఎం పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.

## కదంతొక్కిన సూచీలు.. సెన్సెక్స్ 746, నిఫ్టీ 252 పాయింట్ల లాభం



దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. వరుసగా మూడోసారి వడ్డీరేట్లను అరశాతం తగ్గిస్తూ రిజర్వుబ్యాంక్ తీసుకున్న నిర్ణయం మదుపరుల్లో జోష్ పెంచింది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టే అవకాశం ఉండటం, అలాగే మార్కెట్లో ద్రవ్యలభ్యతను పెంచడానికి నగదు నిల్వల నిష్పత్తిని 100 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం కూడా కొనుగోళ్లవైపు నడిపించాయి. తీవ్ర ఊగిసలాటల మధ్య ప్రారంభమైన సూచీలు ఆర్బీఐ నిర్ణయంతో ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా పెరిగాయి. 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మళ్లీ 82 వేల పాయింట్ల మైలురాయిని అధిగమించినట్టు అయింది. ఇంట్రాడేలో 900 పాయింట్ల వరకు లాభపడిన సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 746.95 పాయింట్లు లాభపడి 82,188.99 పాయింట్ల వద్ద ముగిసింది. సూచీల్లో 2,278 షేర్లు లాభపడగా, 1,744 సూచీలు నష్టపోయాయి. 134 షేర్లు యథాతథంగా ఉన్నాయి. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ తిరిగి 25 వేల మైలురాయిని అధిగమించింది. మార్కెట్ ముగిసే సమయానికి 252.15 పాయింట్లు లేదా 1.02 శాతం పెరిగిన నిఫ్టీ చివరకు 25,003 వద్ద ముగిసింది. అందరి అంచనాలకు అనుగుణంగా రిజర్వు బ్యాంక్ కీలక వడ్డీరేట్లను అర శాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం వడ్డీరేట్లకు సంబంధించిన షేర్లలో జోష్ పెంచింది. వాహన, గృహ, ఇతర వ్యక్తిగత రుణాలపై ఈఎంఐల భారం తగ్గనున్నది. రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన షేర్లు ఏడు శాతం వరకు లాభపడ్డాయి. వీటిలో గోద్రెజ్ ప్రాపర్టీస్ 6.75 శాతం, డీఎల్ఎఫ్ 6.61 శాతం, ఒబెరాయ్ రియల్టీ 6.41 శాతం, ప్రిస్టేజ్ ఎస్టేట్ ప్రాజెక్ట్ 5 శాతం, శోభ 4.72 శాతం, మాక్రోటెక్ డెవలపర్స్ 3.68 శాతం, సిగ్నిచర్ గ్లోబల్ ఇండియా 3.02 శాతం, ఫోనిక్స్ మిల్స్ 2.31 శాతం, అనంత్ రాజ్ 1.20 శాతం, బ్రిగేడ్ ఎంటర్ప్రైజెస్ 1.19 శాతం చొప్పున పెరిగాయి. బజాజ్ ఫైనాన్స్ షేరు 4.93 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు యాక్సిస్ బ్యాంక్ 3.15 శాతం, మారుతి 2.77 శాతం, ఇండస్ఇండ్ బ్యాంక్ 2.50 శాతం, బజాజ్‌ఫిన్‌సర్వ్ 2.36 శాతం, ఎటర్నల్ 2.10 శాతం, మహీంద్రా 2.02 శాతం, టాటా స్టీల్ 2.01 శాతం అధికమయ్యాయి. అలాగే టైటాన్, కొటక్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్ షేర్లు ఒక్క శాతంకు పైగా పెరిగాయి. ఎస్బీఐ, నెస్లే, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్, హెచ్‌యూఎల్, టీసీఎస్, ఐటీసీ, ఎల్‌అండ్‌టీ, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టాటా మోటర్స్, ఏషియన్ పెయింట్స్, రిలయన్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా షేర్లు మాత్రం నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే రియల్టీ 4.74 శాతం, ఆర్థిక సేవలు 1.79 శాతం, మెటల్ 1.56 శాతం, ఆటో 1.50 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్ 1.38 శాతం చొప్పున పెరిగాయి.

# హుజురాబాద్ లో జరిగే స్థానిక పోరులో అంతిమ విజయం కాంగ్రెస్ దే

- ఇప్పటి మాదిరిగానే మరింతగా శ్రమించండి
- ప్రణవ్ బాబును కోరిన విజయ రమణారావు

తిరునగరి ఆంజనేయస్వామి ప్రజాతీర్పు ప్రత్యేక ప్రతినిధి హుజురాబాద్



హుజురాబాద్ జమ్మికుంట వీణవంక ఇల్లంతకుంట కమలాపూర్ వావిలాల చల్లూరు తదితర ప్రాంతాలతో కూడిన హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ చాలా పటిష్టంగా ఉందని... గత ఏడాదిన్నర కాలంగా మీరు నిర్వహిస్తున్న పార్టీ పరమైన కార్యక్రమాలను యధావిధిగా కొనసాగించినట్లయితే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మెజారిటీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే అవకాశం ఉందని పెద్దపల్లి శాసనసభ్యులు... భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులైన చింతకుంట విజయ రమణారావు అభిప్రాయపడ్డారు. ఈరోజు అనగా గురువారం హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి... యువ నేత ఒడితల ప్రణవ్ బాబు మర్యాదపూర్వకంగా పెద్దపల్లి శాసనసభ్యులైనా విజయ రమణారావును ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గురించి వీరిద్దరి మధ్య గంటన్నర పాటు సుదీర్ఘ చర్చ జరిగినట్లు తెలిసింది. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం అంచుల దాకా చేరుకుందని.. మరికొంత కష్టపడినట్లయితే ఆ ఎన్నికలలోనే మీరు శాసనసభ్యునిగా అసెంబ్లీలో అడుగుపెట్టే అవకాశం ఉండేదని ప్రణవ్ బాబును ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు జరుగుతున్న అనేక సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని... అందువల్ల స్థానిక సంస్థల ఎన్నికలలో మంచి విజయ అవకాశాలను కైవసం చేసుకునే అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలిసింది. యువ నాయకునిగా హుజురాబాద్ నియోజకవర్గం లో మీరు చేపడుతున్న కార్యక్రమాలకు అనూహ్య స్పందన వస్తున్నట్లు తనకు తెలిసిందని విజయ రమణారావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి హుజురాబాద్ పాత తాలూకాలో మొదటి నుండి గట్టిపట్టు ఉన్నప్పటికీ సరైన నాయకత్వం లేకపోవడం వల్ల పార్టీ విజయవకాశాలను చేజార్చుకుంటూ వస్తున్నదని గుర్తు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో లేనటువంటి యువనాయకత్వం హుజురాబాద్ నియోజకవర్గం లో ఉందని... వారిని ఎప్పటికప్పుడు అప్రమత్తత చేస్తూ స్థానిక పోరుకు సిద్ధం చేయాలని విజయ రమణారావు ప్రణవ్ బాబును కోరినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించాలంటే స్థానిక సంస్థలలో విజయం సాధించడం అతి ముఖ్యమైన అంశమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితిని బట్టి చూస్తే వచ్చే ఎన్నికలలో సైతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రావడం తధ్యమని... అందువల్ల నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి మరింతగా శ్రమించాలని ఆయన సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో గాని... హుజురాబాద్ నియోజకవర్గంలో గాని భారత రాష్ట్ర సమితికి ఆదరణ రోజురోజుకు తగ్గిపోతున్నదని... ఈ అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రానున్న రోజులలో ప్రజలు యువ నాయకత్వాన్ని ఆశిస్తున్నారని... అందువల్ల యువకుడైన మీరు మరింతగా శ్రమించవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రణవ బాబును ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని జమ్మికుంట హుజురాబాద్ ఇల్లంతకుంట వీణవంక కమలాపూర్ చల్లూరు వావిలాల ప్రాంతాలలో ఇప్పటికీ స్వర్గీయ సింగపూర్ రాజేశ్వరరావు అంటే ప్రజలలో... కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో విపరీతమైన అభిమానం ఉందని... అందుకు తగ్గట్లుగా ప్రభుత్వ కార్యక్రమాలు అండగా ఉన్నాయని... ఈ పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవడానికి వ్యూహాత్మకంగా వ్యవహరించినట్లయితే ఫలితాలు మనను వరుస్తాయన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని విజయ రమణారావు ప్రణవ్ బాబుకు సూచించారు. భారత రాష్ట్ర సమితి పరిస్థితి రోజురోజుకు దిగజారుతున్నదని.. దీనివల్ల పరోక్షంగా కాంగ్రెస్ పార్టీకి ఊహించిన దానికంటే మేలు జరిగే అవకాశం ఉంటుందని... ఈ విషయాలను ప్రతిరోజు కార్యకర్తలకు ఉద్బోధించాలని ఆయన కోరారు. స్థానిక సంస్థలకు ఎప్పుడు ఎన్నికలు జరిగినా సంసిద్ధంగా ఉండే విధంగా కార్యకర్తలను నిరంతరం అప్రమత్తం చేయవలసిన బాధ్యత మీ పైనే ఉందని ఆయన సూచించారు. జిల్లా నాయకత్వం కూడా హుజురాబాద్ విషయంలో... సానుకూలంగా ఉందని... అవసరమైతే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తాము కూడా సహకరిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి... టౌన్ ప్రెసిడెంట్ సుంకరి రమేష్... ఇల్లంతకుంట దేవాలయ మాజీ చైర్మన్ దేశిని కోటి.. యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు... సీనియర్ నాయకులు ముద్దు మల్ల రవి.. అజయ్.. ప్రణవ్... సాయి.. రాకేష్... యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులను.. యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పిట్టల మొగిలి... ప్రణవ్ బాబు ముఖ్య అనుచరుడు కందుల సందీప్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ మీరు సూచించిన విధంగా స్థానిక సంస్థ ఎన్నికలలో విజయం సాధించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని... ఎప్పటి మాదిరిగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడానికి మరింతగా శ్రమిస్తానని... నియోజకవర్గంలోని కార్యకర్తలను సైతం ఇందులో భాగస్వాములను చేస్తానని విజయ రమణారావుకు ప్రణవ బాబు హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## కరీంనగర్ లో టీటిడి దేవాలయ నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించాలి ....

- చైర్మన్ బిఆర్ నాయుడును కోరిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్....

( శరత్ రావు - కరీంనగర్, జూన్ 6 )



తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో కరీంనగర్ లో నిర్మించ తలపెట్టిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించాలని వినోద్ కుమార్ సదరు దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడును కోరారు. బీఆర్ నాయుడును హైదరాబాదులో కలిసిన వినోద్ కుమార్ కరీంనగర్ లో నిర్మించ తలపెట్టిన దేవస్థానం గురించి వివరించారు. 2023 మే నెలలో ఆలయ నిర్మాణానికి అప్పటి టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి తోపాటు మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్ తదితరులు టీటీడీ వేద పండితుల మధ్య వైభవంగా భూమి పూజ నిర్వహించామని, అయితే ఆ తర్వాత ఆలయ పనులు ముందుకు సాగలేదని బీఆర్ నాయుడుకు వివరించారు. టీటీడీ ఆధ్వర్యంలో కరీంనగర్లో అద్భుతమైన ఆలయాన్ని నిర్మిస్తామని అప్పటి అధికారులు హామీ ఇచ్చారని, అందుకు అవసరమైన స్థలాన్ని కూడా కేటాయించామని, శ్రీవారి ఆలయాన్ని నిర్మించినట్లయితే అనేక జిల్లాల భక్తులకు కొంగుబంగారంగా మారే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన టిటిడి చైర్మన్ త్వరలో ఆలయ నిర్మాణం పనులు చేపడుతామని వినోద్ కుమార్ కు హామీ ఇచ్చారు.

## కరిగిపోయిన విదేశీ నిల్వలు



గత కొన్ని వారాలుగా పెరుగుతూ వచ్చిన విదేశీ మారకం నిల్వలు మళ్లీ కరిగిపోయాయి. మే 30తో ముగిసిన వారాంతానికిగాను ఫారెక్స్ రిజర్వులు 1.237 బిలియన్ డాలర్లు తరిగిపోయి 691.485 బిలియన్ డాలర్లకు తగ్గాయని రిజర్వుబ్యాంక్ తాజాగా వెల్లడించింది. విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ 1.952 మిలియన్ డాలర్లు తగ్గి 584.215 బిలియన్ డాలర్లకు తగ్గాయని పేర్కొంది.

# ప్రభుత్వ పాఠశాలలో చదివి.... నేడు కమీషనర్ స్థాయికి ఎదిగి

- పాత జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్న కమీషనర్
- "ఆచార్య" జయశంకర్ బడిబాట కార్యక్రమం - 2025 సక్సెస్
- బాలికల పాఠశాలకు ఆర్థికంగా సహకరిస్తా
- కమీషనర్ సమ్మయ్య వెల్లడి
- తిరునగిరి ఆంజనేయ స్వామి

ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్



హుజరాబాద్ పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోరగాల తిరుమల మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో "ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంబి2025" ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసాని సమ్మయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల మనుగడ కాపాడుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు, మధ్యాహ్న భోజనం, రెండు జతల స్కూల్ యూనిఫామ్స్, నూతనంగా ఆరో తరగతిలో చేరే విద్యార్థులకు ఒక జత షూ, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అన్నీ ఉచితంగా విద్యార్థులకు పాఠశాల ప్రారంభం రోజునే అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని రకాల వసతులు మరుగుదొడ్లు, ప్యూరిఫై డ్రింకింగ్ వాటర్, భోజనం తినడానికి డైనింగ్ హాల్, విద్యార్థులు విద్యతో పాటు విద్యా సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి పాఠశాల గ్రంధాలయం, విద్యార్థులు శారీరక శ్రమ చేయడానికి ఆటలు, విద్యార్థుల మానసిక ఉల్లాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యతోపాటు విజ్ఞానం పెంచుకోవడానికి సైన్స్ఎగ్జిబిషన్,విహారయాత్రలు, అలాగే ఫీల్డ్ ట్రిప్స్ మొదలగు సౌకర్యాలు ప్రభుత్వం వేల కోట్ల రూపాయాలను వెచ్చించి సమకూర్చడం జరుగుతుంధని... ఈ అవకాశాలను నిరుపేధ,గ్రామిన ప్రాంతాలకు చెంధిన విద్యార్థిని విద్యార్థులు సధ్వినియోగం చేసుకోవాలని ఈ సందర్బంగా కమిషనర్ పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి చదువుపై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలని... వెనుకబడిన విద్యార్థులను దత్తత తీసుకొని వారికి ప్రత్యేకమైన శిక్షణతో పాటు విద్యా బోధనలు ప్రభుత్వ పాఠశాలలలో అందించడం జరుగుతున్నధని ఆయన తెలిపారు. విద్యార్థులు చదువు పట్ల మానసిక ఒత్తిడీలకు గురికాకుండా వారికి ప్రముఖుల చేత మోటివేషన్ తరగతులు, అలాగే మెడిటేషన్, యోగా తరగతులను ప్రభుత్వం నిర్వహిస్తుండడం పట్ల కమీషనర్ సమ్మయ్య హర్షం వ్యక్తం చేసారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఒక ప్రభుత్వ ఉపాధ్యాయునిగా, అలాగే ఇప్పుడు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ గా కొనసాగుతున్నానని తెలిపారు. పాఠశాలలోనీ డైనింగ్ హాల్ కు గ్రిల్స్ తో పాటుగా వైట్ వాష్ పెయింటింగ్ తన సొంత ఖర్చులతో వేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలంటే మనలో సహజంగా ఉండే వ్యతిరేక భావాన్ని విద్యార్థులు... వారి తల్లిదండ్రులు తొలగించుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో... కళాశాలలో విద్యను అభ్యసించడం ద్వారా వివిధ రంగాలలో హిమాలయాలంత స్థాయికి ఎదిగిన వారు ఎంతో మంది ఉన్నారని... మారుమూల ప్రాంతాల నుండి సైతం రాష్ట్రస్థాయికి... దేశస్థాయికి... అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన గొప్ప గొప్ప వ్యక్తులు సైతం సర్కారు బళ్ళలో చదివిన వారే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు కమిషనర్ సమ్మయ్య సూచించారు. గతంలో మాదిరిగా కాకుండా నేడు ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను అన్ని హంగులతో తీర్చిదిద్దుతున్నాయని... నాణ్యమైన విద్యను... టెక్నాలజీతో కూడిన విద్యను... జీవితానికి ఉపయోగపడే విద్యను...నేడు ప్రభుత్వం అందిస్తున్న విషయాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు గుర్తుచేయాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఇమ్రాన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కల్లేపల్లి రమాదేవి, రిటైర్డ్ హెడ్మాస్టర్లు వేల్పుల రత్నం, గుంటి రాజయ్య, రిటైర్డ్ పిడి సొల్లు సారయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు సాదుల రవీందర్ బాబు, కేసరి మధుకర్ రావు, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, బండ కిషన్. పాఠశాల ఉపాధ్యాయ బృందం పలకల ఈశ్వర్ రెడ్డి, ఆసియా, రోజా రాణి, మాధవి లత, మారుతి ప్రసాద్, ఇమ్మడి సంపత్ కుమార్, శ్రీనివాస్, శ్రావణి, రాములు, శోభారాణి, సీఆర్పీలు రంగు దామోదర్, అమరేందర్ గౌడ్, మున్సిపల్ కార్యాలయ మేనేజర్ భూపాల్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సమావేశానంతరం ర్యాలీ నిర్వహించారు.



## తొక్కిసలాట ఘటన.. హైకోర్టును ఆశ్రయించిన కర్ణాటక క్రికెట్ సంఘం

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద బుధవారం జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతిచెందడం యావత్ జాతిని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ దుర్ఘటనపై నెటిజన్లు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ ఘటనపై ఆర్‌సీబీ, కర్ణాకట క్రికెట్ అసోసియేషన్ (%ఖుతీఅఞ్ఖుఝ ళ్ఞవ జతీఅఎనెవ్ ాాంంశిఎఞ్ఖఅశీఅ%), ఈవెంట్ మేనేజర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమపై దాఖలైన కేసును సవాల్ చేస్తూ కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ (%ఖూజాా%) హైకోర్టును ఆశ్రయించింది (%దీవఅస్త్రుశ్రీబతీబ ళ్ఖుఎజూవసవ%). కేఎస్‌సీఏ అధ్యక్షుడు రఘురామ్ భట్, కార్యదర్శి ఎ.శంకర్, కోశాధికారి ఈఎస్ జయరాం సంయుక్తంగా కర్ణాటక హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. తమపై నమోదైన కేసును కొట్టేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై అత్యవసర విచారణ జరపాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. వీరి పిటిషన్‌పై ఇవాళ మధ్యాహ్నం విచారణ జరగనున్నట్లు తెలుస్తోంది.



## టెస్టు జట్టులోకి బ్రెవిస్ జింబాబ్వే టూర్‌కు ఎంపిక

టీ20 క్రికెట్‌లో తనదైన షాట్లతో అలరిస్తూ 'బేబీ ఏబీడీ'గా గుర్తింపు పొందుతున్న దక్షిణాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్‌కు ఆ దేశ క్రికెట్ బోర్డు బంపరాఫర్ ఇచ్చింది. త్వరలో ఆస్ట్రేలియాతో మొదలుకానున్న వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ ముగిసిన వెంటనే దక్షిణాఫ్రికా.. జింబాబ్వేతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుండగా ఆ జట్టులో బ్రెవిస్‌కు చోటు కల్పించింది. జూన్ 28 నుంచి జరుగబోయే ఈ సిరీస్‌లో సీనియర్ ప్లేయర్లు మార్క్రమ్,( దక్షిణాఫ్రికా సెలెక్టర్లు.. బ్రెవిస్‌తో పాటు లువాన్-డ్రి ప్రిటోరియస్‌కు చోటు కల్పించారు.



# బెంగళూరు తొక్కిసలాట ఘటన.. కోహ్లీని అరెస్ట్ చేయాలంటూ హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద బుధవారం జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతిచెందడం యావత్ జాతిని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ దుర్ఘటనపై నెటిజన్లు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఈ తొక్కిసలాట ఘటన ఆర్‌సీబీ మెడకు చుట్టుకుంటోంది. ఇప్పటికే ఈ ఘటనపై ఆర్‌సీబీ, కర్ణాకట క్రికెట్ సంఘం, ఈవెంట్ మేనేజర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన నేపథ్యంలో ఆర్‌సీబీ జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ (%ఎఅతీఞ్ ఖశీష్ట్రశ్రీఱ%) పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తొక్కిసలాటకు భాద్యుడిగా కోహ్లీని అరెస్ట్ చేయాలని సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు చ%ూతీతీవర్ఖశీష్ట్రశ్రీఱ%ని నెటిజన్లు విపరీతంగా ట్రెండ్ చేస్తున్నారు. పుష్ప-2 స్క్రీనింగ్ సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. థియేటర్‌కు టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ రావడంతోనే తొక్కిసలాట జరిగిందని, పోలీసులు వద్దని వారించినా ఆయన కారులో పరేడ్ నిర్వహించారని ఆరోపిస్తూ ఆ హీరోను అరెస్ట్ చేశారు.




ఇప్పుడు కోహ్లీని చూడటానికే లక్షలాది మంది చిన్నస్వామి స్టేడియానికి వచ్చారని, ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగి 11 మంది మృతి చెందారని అల్లు అర్జున్ అభిమానులు అంటున్నారు. మరి, తమ హీరోను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేసినట్టే, ఇప్పుడు కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కోహ్లీని కూడా అరెస్ట్ చేస్తుందా..? అని కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. ఈ క్రమంలో చ%ూతీతీవర్ఖశీష్ట్రశ్రీఱ% ట్రెండింగ్‌లో కొనసాగుతోంది.



## ఎవరీ నిఖిల్ సోసేల్?..ఆర్సీబీతో అతనికి లింకేంటి?

ఐపీఎల్ విజేత ఆర్సీబీ విక్టరీ పరేడ్‌లో అపశృతి చోటుచేసుకున్న విషయం తెలిసిందే. చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతిచెందారు. ఆ ఘటనలో ఇవాళ ఆర్సీబీ ఉద్యోగి నిఖిల్ సోసేల్(%చీఱఅెష్ట్రఱశ్రీ ాాశీఝశ్రీవ%)ను అరెస్టు చేశారు. ముంబై వెళ్తున్న అతన్ని కెంపగౌడ విమానాశ్రయం వద్ద అదుపులోకి తీసుకున్నారు. తొక్కిసలాటకు కారణమైన ఆర్సీబీ ప్రతినిధులను అరెస్టు చేయాలని సీఎం సిద్దరామయ్య ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ డీఎన్ఏ ఎంటర్‌టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న సోసేల్‌తో పాటు మరో ముగ్గుర్ని కూడా అరెస్టు చేశారు. లింక్డిన్ ప్రొఫైల్ ప్రకారం నిఖిల్ .. 1986 ఆగస్టు 18వ తేదీన జన్మించాడు. గత రెండేళ్ల నుంచి ఆర్సీబీ మార్కెటింగ్, రెవన్యూ హెడ్‌గా ఉన్నాడతను. డియాగో ఇండియా కంపెనీలో ఆయన ఉద్యోగం చేస్తున్నాడు. ఆర్సీబీ ఓనర్స్ యునైటెడ్ స్పిరిట్ లిమిటెడ్‌ను డియాగో ఇండియా ఆపరేట్ చేస్తున్నది. విజయ్ మాల్యా తప్పుకోవడంతో ఆర్సీబీకి ఫుల్ టైం ఓనర్లుగా యూఎస్ఎల్ మారింది. ఆర్సీబీ బ్రాండ్ డిజైన్, స్ట్రాటజీ వెనుక నిఖేల్ సోసేల్ ఇంచార్జ్‌గా వ్యవహరించారు. ఐపీఎల్‌లో ఆర్సీబీ పాపులర్ టీమ్‌గా ఉన్న విషయం తెలిసిందే. డియాగో కంపెనీలో 13 ఏళ్లుగా బెంగుళూరు నుంచి నిఖిల్ పనిచేస్తున్నాడు. ఆర్సీబీ ఫ్రాంఛైజీతో అతను క్లోజ్‌గా పనిచేశాడు. ఆర్సీబీ బిజినెస్ పార్ట్నర్‌షిప్ హెడ్‌గా చేశాడు. ఆర్సీబీ ప్రైవేటు బాక్సుల్లో క్రికెటర్ విరాట్ కోహ్లీ భార్య అనుష్కా శర్మతో కలిసి అతను తరుచూ కనిపించాడు. అతని ఇన్‌స్టా అకౌంట్‌ను కోహ్లీ ఫాలోఅవుతున్నాడు. ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్‌లో ఉన్న జేమ్స్ కుక్ యూనివర్సిటీలో నిఖిల్ సోసేల్ డబుల్ మేజర్ డిగ్రీ చేశారు. చాన్నాళ్ల నుంచి ఆర్సీబీ లింకు ఉన్న నేపథ్యంలో.. బస్ పరేడ్ నిర్వహించడంలో అతని పాత్ర ఎక్కువగా ఉన్నట్లు భావిస్తున్నారు.



## వరుస సినిమాలతో దూసుకుపోతున్న అనుపమ పరమేశ్వరన్.. అలా ఉండటమే దానికి కారణమా

టిల్లు స్క్వేర్‌తో అనుపమ గ్లామర్ రోల్స్ కి షిఫ్ట్ అయిపోయారనుకునేవారిని కాస్త రిలాక్స్ అవ్వమంటున్నారు ఈ బ్యూటీ. అబ్జెక్షన్ ఓవర్ రూల్డ్ అంటున్నారు అనుపమ పరమేశ్వరన్. అయితే ఆమె న్యాయవాదిగా కోర్టులో నిలుచోలేదు. మరి న్యాయ వ్యవస్థతో అనుపమకి పనేంటి? లేటెస్ట్ గా రిలీజ్ అయిన జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళలో అనుపమ మరో స్టెప్ ముందుకేసి నటించారా? మిస్ పరమేశ్వరన్ సంగతులు చూసేద్దాం పదండి.. టిల్లు స్క్వేర్‌తో అనుపమ గ్లామర్ రోల్స్ కి షిఫ్ట్ అయిపోయారనుకునేవారిని కాస్త రిలాక్స్ అవ్వమంటున్నారు ఈ బ్యూటీ. ఒక్కసారి జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ టీజర్ చూడమంటున్నారు. ఆల్రెడీ ఈ ఏడాది డ్రాగన్‌తో హిట్ అందుకున్నారు అనుపమ పరమేశ్వరన్. ఇప్పుడు కూడా ఫిల్మోగ్రఫీలో అరడజను దాకా సినిమాలున్నాయి. పరదాలో అనుపమ కేరక్టర్ మీద బిగ్ హోప్స్ పెట్టుకున్నారు ఫ్యాన్స్. విక్రమ్ తనయుడు ధ్రువ్ విక్రమ్‌తో చేస్తున్న బైసన్ సినిమా ఎప్పటి నుంచో వార్తల్లో ఉంది. అది కాకుండా పెట్ డిటెక్టివ్, లాక్‌డౌన్ సినిమాలు కూడా అనుపమ ఫిల్మోగ్రఫీలో రిఫ్లెక్ట్ అవుతున్నాయి.



## ఘనంగా అఖిల్ వివాహం.. కొడుకు పెళ్లి ఫోటోలు పంచుకున్న నాగార్జున

అక్కినేని అందగాడు అఖిల్ తన ప్రియురాలు జైనబ్ రవ్జీను 2025 జూన్ 6న హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో నాగార్జున నివాసంలో వివాహం చేసుకున్నాడు. ఈ వేడుక తెల్లవారుజామున 3 గంటలకు జరిగింది, ఇరు కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి సినీ ప్రముఖులు హాజరయ్యారు. అక్కినేని అందగాడు అఖిల్ తన ప్రియురాలు జైనబ్ రవ్జీను 2025 జూన్ 6న హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో నాగార్జున నివాసంలో వివాహం చేసుకున్నాడు. ఈ వేడుక తెల్లవారుజామున 3 గంటలకు జరిగింది, ఇరు కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి మెగాస్టార్ చిరంజీవి, సురేఖ, రామ్ చరణ్, ఉపాసన, దర్శకుడు ప్రశాంత్ నీల్ వంటి ప్రముఖులు హాజరయ్యారు. జూన్ 8న అన్నపూర్ణ స్టూడియోస్‌లో రిసెప్షన్ జరగనుంది. అఖిల్ పెళ్ళికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జైనబ్ రవ్జీ దిల్లీకి చెందిన థియేటర్ ఆర్టిస్ట్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్. ఆమె తండ్రి జుల్ఫీ రవ్జీ, నాగార్జున కుటుంబంతో స్నేహబంధం కలిగి ఉన్న ప్రముఖ వ్యాపారవేత్త. అఖిల్, జైనబ్ రెండేళ్ల క్రితం పరిచయం నుంచి ప్రేమలో పడ్డారు. ఇరు కుటుంబాల అంగీకారంతో నిశ్చితార్థం జరిగింది (నవంబర్ 26, 2024). అఖిల్ వివాహంతో అక్కినేని అభిమానులు ఆనందంలో తేలిపోతున్నారు. తాజాగా కింగ్ నాగార్జున అఖిల్ పెళ్లి ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ ఫోటోలు తతెగ వైరల్ అవుతున్నాయి. అఖిల్ వివాహంకు ఇరు కుటుంబసభ్యులు, సన్నిహితులు, సినీతారలు వీరి వివాహనికి హాజరయ్యారు. పెళ్లి అనంతరం జరిగిన బరాత్ లో హీరో నాగచైతన్య హుషారుగా పాల్గొన్న ఫోటోస్, వీడియోస్ తెగ వైరలవుతున్నాయి.

## సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసిన శ్రీవిష్ణు సూపర్ హిట్.. సింగిల్ మూవీ ఎక్కడ చూడొచ్చంటే..

తెలుగు సినీరంగంలో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోలలో శ్రీవిష్ణు ఒకరు. సామజవరగమన, ఓం భీమ్ బుష్, స్వాగ్ చిత్రాలతో వరుస విజయాలు అందుకున్న ఈ హీరో.. ఈ ఏడాది సింగిల్ మూవీతో మరో హిట్టు అందుకున్న సంగతి తెలిసిందే. కామెడీ ఎంటర్టైనర్ గా వచ్చిన ఈ చిత్రం మే 9న విడుదలై భారీ విజయాన్ని అందుకుంది. బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ రాబట్టిన ఈ మూవీకి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. ఇందులో శ్రీవిష్ణు సరసన కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించగా.. శ్రీవిష్ణు, వెన్నెల కిషోర్ కామెడీ సీన్స్ అదిరిపోయాయి. ఈ చిత్రానికి అన్ని వర్గాల అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అల్లు అరవింద్ సమర్పణలో విద్య కొప్పినీడి, రియాడ్ చౌదరి, భాను ప్రతాప్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించారు. ఇదిలా



ఉంటే.. ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా ఈ మూవీ ఆకస్మాత్తుగా ఓటీటీలోకి వచ్చేసింది. జూన్ 6 నుంచి ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతుంది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషలలోనూ ఈ సినిమా అందుబాటులోకి రావడం విశేషం. ఇన్నాళ్లు థియేటర్లలో ఆద్యంతం ప్రేక్షకులను నవ్వించిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో సందడి చేసేందుకు రెడీ అయ్యింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020